RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 66 ISSUE NO : 66 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | బుధవారం,ఆగస్టు,27,2025 Wednesday, August,27, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /- |
|---|---|---|---|---|---|



అధికారులకు,
పాఠకులకు, ప్రకటన
కర్తలకు,బంధుమిత్రులకు
మరియు శ్రేయోభిలాషులకు
వినాయక చవితి
శుభాకాంక్షలు
ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్



చైనాతో వాణిజ్య యుద్ధంపై డొనాల్డ్ ట్రంప్ ఘాటు వ్యాఖ్యలు

## నేను ఆట మొదలుపెడితే.. చైనాకు వినాశనమే..

**- బీజింగ్ పోటీకి వస్తే వినాశనం తప్పదని గట్టి హెచ్చరిక**

వాషింగ్టన్: చైనాతో కొనసాగుతున్న వాణిజ్య యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. బీజింగ్‌తో మంచి సంబంధాలు కోరుకుంటున్నప్పటికీ,వాణిజ్య వివాదాల్లో తమదే పైచేయి అనిఆయన స్పష్టం చేశారు. తమతో పోటీపడాలని చూస్తే చైనాకు వినాశనం తప్పదని పరోక్షంగా, గట్టిగా హెచ్చరించారు. ఈసందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ, వాణిజ్య పోరులో చైనా వద్ద కొన్ని కార్డులు ఉంటే, తమ వద్ద అంతకంటే అద్భుతమైన కార్డులు ఉన్నాయని అన్నారు.



## తీర్పుల వెల్లడిలో జాప్యంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన

**- న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తోందని వ్యాఖ్య**
**- మూడు నెలల్లో తీర్పు ఇవ్వకపోతే సీజే దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశం**
**- అప్పటికీ ఆలస్యమైతే కేసును మరో బెంచ్‌కు బదిలీ చేయాలని సూచన**
**- అలహాబాద్ హైకోర్టులో ఏడాదిగా తీర్పు పెండింగ్‌పై తీవ్ర ఆశ్చర్యం**
**- అన్ని హైకోర్టులకు ఈ ఆదేశాలు పంపాలని రిజిస్ట్రార్లకు ఉత్తర్వులు**

ఢిల్లీ,: దేశంలోని పలు హైకోర్టులు తీర్పులు వెలువరించడంలో తీవ్ర జాప్యం చేస్తుండటంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనంవ్యక్తం చేసింది. విచారణ ముగిసి, తీర్పును రిజర్వ్ చేసిన తర్వాత నెలలు, సంవత్సరాల తరబడి వెలువరించకపోవడం న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ జాప్యాన్ని నివారించేందుకు అత్యున్నత న్యాయ స్థానం కీలకమైన మార్గదర్శకాలను జారీ చేసింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈకీలక వ్యాఖ్యలు చేసింది. ఇకపై ఏదైనా కేసులో తీర్పును రిజర్వ్ చేసిన మూడు నెలల్లోగా వెలువరించాలని స్పష్టం చేసింది. ఒకవేళ ఆ గడువులోగా తీర్పు రాకపోతే, సంబంధిత హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఆ విషయాన్ని చీఫ్ జస్టిస్ దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశించింది. అప్పుడు చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకుని, సంబంధి త బెంచ్‌ను రెండు వారాల్లోగా తీర్పు ఇవ్వాలని కోరాలని సూచించింది.





## ఈ నెల 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు

**'కాళేశ్వరం' నివేదికపై చర్చ!**

**- సభ ముందుకు జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ కాళేశ్వరం నివేదిక**
**- ఐదు రోజుల పాటు సమావేశాలు జరిగే అవకాశం**
**- అసెంబ్లీలో చర్చించాకే కాళేశ్వరం అవకతవకలపై చర్యలని కోర్టుకు స్పష్టం చేసిన ప్రభుత్వం..**

హైదరాబాద్,తెలంగాణ దిశ : తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంపై కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ అంశంపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఈ నెల 30 నుంచి అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలను నిర్వహించనుంది. దాదాపు ఐదు రోజుల పాటు ఈ సమావేశాలు కొనసాగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ సమావేశాల్లో కాళేశ్వరం నివేదికపైనే ప్రధానంగా చర్చ జరగనుండటంతో అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగే అవకాశం ఉంది.



## ఆరెస్సెస్ గీతం వివాదం... క్షమాపణ చెప్పిన డీకే శివకుమార్

**- కాంగ్రెస్, ఇండియా కూటమిలో ఎవరి మనోభావాలు దెబ్బతిన్నా క్షమించాలని విజ్ఞప్తి**
**- బీజేపీని ఆటపట్టించడానికే అలా చేశానని, ఆరెస్సెఎస్‌ను పొగిడే ఉద్దేశం లేదని స్పష్టం**
**- క్షమాపణ చెప్పమని అధిష్ఠానం అడగలేదని వెల్లడి**
**- తాను కాంగ్రెస్ వాడిగానే పుట్టా, కాంగ్రెస్ వాడిగానే మరణిస్తానని ఉద్ఘాటన**

కర్ణాటక: కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ శాసనసభలో ఆరెస్సెస్ గీతం ఆలపించిన వివాదంపై క్షమాపణలు తెలిపారు. బీజేపీ నేతలను ఉద్దేశించి సరదాగా అలా చేశానని, తన ఉద్దేశం ఆర్ఎస్ఎస్‌ను కీర్తించడం కాదని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటన వల్ల కాంగ్రెస్ పార్టీలో గానీ, ఇండియా కూటమిలో గానీ ఎవరి మనోభావాలైనా దెబ్బతిని ఉంటే తనను క్షమించాలని మంగళవారం బెంగళూరులో మీడియా సమావేశంలో ఆయన విజ్ఞప్తి చేశారు. గత వారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో, ఆర్సీబీ విజయోత్సవాల్లో జరిగిన తొక్కిసలాటపై ప్రతిపక్ష బీజేపీ చర్చను లేవనెత్తినప్పుడు డీకే శివకుమార్ ఆరెస్సెస్ ప్రార్థనా గీతమైన 'నమస్తే సదావత్సలే మాతృభూమే'లోని కొన్ని పంక్తులను ఆలపించారు. ఇది వివాదానికి దారితీసింది.

**- ఇచ్చిన హామీలు నిలుపుకోలేక నానా తంటాలు**
**- ఓట్ చోరీ అంటూ ప్రజలను అవమానిస్తున్న కాంగ్రెస్**
**- ఓట్ చోరీ జరిగితే బిజెపి 16 సీట్లు గెలిచేది**
**- మాది నిజంగానే దేవుళ్ల పార్టీ**
**- పిసిసి చీఫ్ వ్యాఖ్యలకు బండి సంజయ్ కౌంటర్**

**కరీంనగర్,తెలంగాణ దిశ :** కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే.. రాజకీయ సన్యాసం తీసుకుంటానని కాంగ్రెస్ ప్రభు త్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమా ర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ వాగ్దానా లు అమలు కాలేదని, మోసపూరిత హామీలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఆ పార్టీకి మళ్లీ అధికారం కలేనని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు ఏమ య్యా యో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పాలని బండి సవాల్ చేశారు. మంగళవా రం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించిన సంద ర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. ఓట్ల చోరీ అంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలు అర్ధరహితమని కేంద్రమం త్రి బండి సంజయ్ అన్నారు.




## కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి.. రావడం కల్ల



## బిజెపిలో కొత్తతరానికి ప్రాధాన్యం

**రాంమాధవ్‌కు అవకాశం దక్కేనా?**

న్యూఢిల్లీ, : భారతీయ జనతాపార్టీ ఇప్పుడు కొత్త రూపు సంతరించుకుంటోంది. నవతరం ముందుకు రావడంతో సిద్ధాంతపరమైన నిబద్ధతలకు అవకాశం లేని కొత్త తరం దూసుకు వస్తోంది. అధికారమే పరమావధిగా ఇందులోని నేతలు ఆరాటపడుతున్నారు. అధికారం చేపట్టిన గత పదకొండేళ్లుగా మోడీ ద్వయం ఇక పార్టీలో తమకు తిరుగులేని విధంగా చేసుకున్నారు. విధాన నిర్ణయాలన్నీ ఇప్పుడు కేవలం మోడీ ద్వంయం కనుసన్నల్లోనే సాగుతున్నాయి. ఈ క్రమంలో ఉపరాష్ట్రపతి పదవికి అనూహ్యంగా రాధాకృష్ణన్ ఎంపిక చేశారు. ఇదో రకంగా ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో జరిగిన వ్యవహారంగా చూడాలి. అలాగే ఇప్పుడు బిజెపి అధ్యక్ష బాధ్యతలు ఎవరికి కట్టబెడతార్నది చూడాలి. మోడీ అనుయాయులకా లేక, పార్టీని నమ్ముకున్న వారికా అన్నది తెలియాలి. ఇప్పటికే అధ్యక్ష పదవిని పూర్తి చేసుకున్న నడ్డా స్థానంలో ఎవరన్నది తేలడం లేదు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల కారణంగా నడ్డాను కొనసాగించారు. రాధాకృష్ణన్ లాగా ఇప్పుడు కొత్త తరంఎవరైనా వస్తారా అన్న చర్చ సాగుతోంది. తెరవెనక్కి పోయిన రాంమాధవ్ లాంటి వారిని మళ్లీ ముందుకు తీసుకుని వస్తారా అన్న చర్చ కూడా సాగుతోంది. ఆయన సమకాలీన వ్యవస్థలపై బాగా పట్టు ఉండడంతో పాటు, ఆర్ఎస్ఎస్ మనిషి. అయితే ఏదైనా మోడీ ద్వయ ంను కాదని ఏ ఒక్క నిర్ణయం కూడా జరగడం లేదు. అంతేగాకుండా పాతతరం నేతలకు మెల్లగా ఉద్వాసన పలికారు. ఈ క్రమంలో ఇప్పటికే అద్వానీ ఇంటికే పరిమితం అయ్యారు. ఆయనకు కనీసం రాష్ట్రపతి పదవి కూడా కట్టబెట్టకుండా కక్ష తీర్చుకున్నారు.



## నేడు ఖైరతాబాద్ వినాయకుడికి ప్రాణప్రతిష్ట

**ప్రత్యేక ఏర్పాట్లతో పాటు బందోబస్తు ట్రాఫిక్ మళ్లింపు ప్రకటించిన పోలీసులు**

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** గణేశ్ ఉత్సవాల్లో ఖైరతాబాద్ గణేశుడికి ఏటా ఆదరన పెరుగుతోం ది. ప్రతిరోజూ లక్ష నుంచి రెండు లక్షల మంది భక్తులు ఖైరతాబా ద్ గణపతి వద్దకు వస్తుంటారు. ఇక వారాంతపు రోజులైన శని, ఆదివారాల్లో ఈ సంఖ్య 3 నుంచి 5 లక్షల వరకు ఉంటుంది. ఈసారి ఇంతకు మించి భక్తులు వస్తారనే అంచనాల నేపథ్యంలో ఖైరతా బాద్ గణపతి వద్ద పోలీసులు ఎప్పుడూ లేనంత బందోబస్తును నిర్వహించనున్నారు.



## అరుణాచల్ ప్రదేశ్ లో కొండచరియలు విరిగిపడి వాహనాలు ధ్వంసం

**- నుజ్జునుజ్జుగా మారిన రెండు వాహనాలు..**
**రోడ్డు క్లోజ్- వాహనదారుల అప్రమత్తతతో తప్పిన ప్రాణనష్టం**

అరుణాచల్ ప్రదేశ్ : అరుణాచల్ ప్రదేశ్ లో కొండచరియలు విరిగిపడి రెండు వాహనాలు ధ్వంసమయ్యాయి. బండరాయి ఒకటి కొండ పైనుంచి దొర్లుకుంటూ రావడం గమనించిన వాహనదారులు అప్రమత్తం కావడంతో ప్రాణనష్టం తప్పింది. పశ్చిమ కామెంగ్ జిల్లా సప్పర్ క్యాంప్ ప్రాంతంలో సోమవారం మధ్యాహ్నం ఈ ఘటన చోటుచేసుకుంది. కొండచరియలు విరిగిపడడంతో దిరాంగ్, తవాంగ్ గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వెంటనే స్పందించిన అధికారులు రోడ్డుపై నిలిచిన రాళ్లను తొలగించి వాహనాల రాకపోకలను పునరుద్ధరించేం దుకు చర్యలు చేపట్టారు. కాగా, కొండ పైనుంచి రాళ్లు పడుతున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# అందరి సహకారంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం

## భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఏఎస్ రావునగర్ డివిజన్ కన్వీనర్ నీరుకొండ సతీష్ బాబు









**ఏఎస్ రావునగర్, ఆగస్టు 26, (తెలంగాణ దిశ) :** అందరి సహకా రంతో గణేష్ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఏఎస్ రావునగర్ డివిజన్ కన్వీనర్ నీరుకొండ సతీష్ బాబు అన్నారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి డివిజన్ కన్వీనర్ గా నియమితులైన సందర్భంగా మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అదే విధంగా ఏఎస్ రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, కుషాయిగూడ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎల్. భాస్కర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావని మణిపాల్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిశారు. గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు బి. రాఘవరెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, ఏనుగు సీతారాంరెడ్డి, తుమ్మల మధుకర్ రెడ్డి, నాగు, సోమయ్య చారి, వంజరి ప్రవీణ్ కరిపే, పెద్దాపురం కుమారస్వామి, కె. రమేష్ యాదవ్, తాడూరి గగన్ కుమార్, ప్రభాకర్, సింగం రాజు, ఉమేష్ చారి, శివానంద్, కిషోర్ చారి, రమేష్, ఎం. శివానంద్, వెంకటేశ్వర్లు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పాలకులు మారినా ప్రభుత్వ విద్యాభివృద్ధికి నోచుకోలేదు : కాంపాటి పృథ్వి

### – శిధిలావస్థలో ఉన్న భద్రాచలం జూనియర్ కళాశాల భవనానికి మరమత్తులు చేపట్టాలి

### – ఆశ్రమ పాఠశాలల్లో పకడ్బందిగా మెనూ అమలు చేయాలి








**భద్రాచలం, ఆగస్టు 26, (తెలంగాణ దిశ) :** తెలంగాణలో పాలక ప్రభుత్వాలు మారినా ప్రభుత్వ విద్య అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వి అన్నారు. విద్యార్థుల పోరుబాట జీప్ యాత్ర భద్రాచలం చేరుకోగా ఆయన మాట్లాడుతూ హై స్కూల్ స్థాయి నుండి యూనివర్సిటీల స్థాయి వరకు ప్రభుత్వ విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన మీటింగుకు పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు బి. సాయి అధ్యక్షత వహించి మాట్లాడారు.
ఎన్నికల సందర్భంలో విద్య అభివృద్ధికి 15 శాతం నిధులు కేటాయిస్తామని ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మూడుసార్లు ప్రవేశపెట్టిన బడ్జెట్లో 7 శాతానికి మించి బడ్జెట్ ను కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా, కాలయాపన చేస్తూ శిధిలావస్థలో ఉన్న పాఠశాల కళాశాలల భవనాలకు మరమ్మత్తులు చేపట్టకుండా మరుగుదొడ్లు రక్షిత మంచినీటి సమస్య తీర్చలేదన్నారు.
విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందడంలేదని, ప్రహరీ గోడల నిర్మాణాలు చేపట్టలేదన్నారు. మౌలిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాల్సింది పోయి మరింత సంక్షోభంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం నెట్టేస్తుందన్నారు. పిడిఎస్ యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేత మునిగెలా శివ ప్రశాంత్ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు కొత్త మెనూ రూపొందించారు గాని దానికి సంబంధించిన మెనూ ప్రకారం కిరాణం అందించడంలో వైఫల్యం చెందుతున్నారన్నారు. భద్రాచలం పట్టణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల శిధిలావస్థలో ఉందని తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని ఆయన తెలిపారు. అదేవిధంగా భద్రాచలం కేంద్రంగా లా కళాశాలను, ఇల్లందు కేంద్రంగా ప్రభుత్వ ఐటిఐను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్ చరణ్, అబ్దుల్ గని, శ్రావణి, సంధ్య, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మజ మొబైల్స్ ఆధ్వర్యంలో 20 గణేష్ మండపాలకు ఉచిత లడ్డుల అందజేత







**కుషాయిగూడ, ఆగస్టు 26, (తెలంగాణ దిశ):** గణేష్ నవరాత్రుల పురస్కరించుకొని యువతను ప్రోత్సహించేందుకు కుషాయిగూడలోని పద్మజ మొబైల్స్ అధినేత ఓరుగంటి వీరేష్ ఆధ్వర్యంలో 20 గణేష్ మండపాలకు 5 కేజీల ఉచిత లడ్డులను అందజేశారు. అదే విధంగా వినాయక మండపాలకు పది మొబైల్ ఫోన్లను మరో ఐదు టీవీలను బహుకరించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఇందులో భాగంగా టిఎస్ఐఐసి కాలనీలోని యువసేన యూత్ అసోసియేషన్ గణపతి మండపంలో స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డితో కలిసి యువసేన యూత్ అసోసియేషన్ చైర్మన్ సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఉచిత లడ్డుల డ్రాను తీశారు.
20 మండపాల నిర్వాహకులకు లడ్డూలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి నాయకులు బి. రాఘవరెడ్డి, ఏఎస్ రావునగర్ డివిజన్ కన్వీనర్ నీరుకొండ సతీష్ బాబు, పెద్దాపురం కుమారస్వామి, తాడూరి గగన్ కుమార్, నాను, అభిషేక్ రెడ్డి, రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి జైపాల్ రెడ్డి తండ్రి గారైన వెల్దండ రామచంద్రారెడ్డి 22న మృతి చెందిన విషయం విధితమే. మంగళవారం వారి స్వగ్రామమైన నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం తిరుమలాపూర్ గ్రామంలో జైపాల్ రెడ్డిని కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి, కె. సీతారాం రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి జైపాల్ రెడ్డి తండ్రి గారైన వెల్దండ రామచంద్రారెడ్డి 22న మృతి చెందిన విషయం విధితమే. మంగళవారం వారి స్వగ్రామమైన నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం తిరుమలాపూర్ గ్రామంలో జైపాల్ రెడ్డిని కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మొసలి శ్రీనివాస్ రెడ్డి, రాజేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఇక జియో పొలిటికల్ షిఫ్ట్..!

రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు అంటూ ఉండరంటారు కదా.. అయితే ఇది కొన్ని సందర్భాల్లో దేశాలకూ వర్తిస్తుంటుంది. ప్రత్యర్థిగా భావిస్తున్న దేశాలతోనే జట్టుకట్టే పరిస్థితి ఉండొచ్చు. ఇప్పుడు భారత్ ? చైనా బంధం చూస్తుంటే ఇదే నిజమనిపిస్తోంది. ఓవైపు ట్రంప్ దూకుడు భారత్, చైనాకు చాలానే కలిసి వస్తోంది. జియోపొలిటికల్ షిఫ్ట్ అనేది ఒకటి ఉంటుంది. ట్రంప్ కారణంగా ఇది వర్కవుట్ అవుతోంది. భారత్ చైనా మధ్య స్నేహబంధం. ఒక నమ్మకం సరికొత్త బంధానికి పునాది వేస్తుంది. ఒక అవకాశం.. సత్సంబంధాలను పెంచుతుంది. ఒక అవసరం కలిసి నడిచేలా చేస్తుంది. ఇది ఇప్పుడు భారత్ చైనాకు వర్తిస్తుంది. ఎందుకంటే 2020లో గాల్వాన్ లోయలో ఘర్షణ తర్వాత కథ అంతా మారిపోయింది. దూరం పెరిగింది. అయితే ఆ దూరం ఎప్పుడూ అలాగే ఉండదు కదా. ఇటీవలి పరిస్థితులు కలిసి వచ్చాయి. రెండు దేశాల మధ్య మళ్లీ కొత్తబంధం చిగురించేలా చేశాయి. భారత ఉత్పత్తులపై ట్రంప్ 50 శాతం టారిఫ్ లు విధించిన తర్వాత ఈ రెండు దేశాలు దగ్గరవుతున్నాయని ఇప్పుడు అనుకుంటున్నారు. అయితే మార్చిలో చైనాపై 20 శాతం ట్రంప్ టారిఫ్ లు విధించినప్పుడే చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ కలిసి నడుద్దామని పిలుపునిచ్చారు. అమెరికా ఓవరాక్షన్ కు చెక్ పెట్టేందుకు, పవర్ పాలిటిక్స్ ను అడ్డుకునేందుకు కలిసి పని చేద్దామన్నారు. అప్పటి నుంచే భారత్ ? చైనా మధ్య పరిస్థితులు అనుకూలించడం మొదలైంది. చెప్పాలంటే మొదట ఒక మెట్టు చైనానే దిగింది. ఆగస్ట్ 18న చైనా విదేశాంగ మంత్రి రాక. ఆగస్ట్ 18న చైనా విదేశాంగ మంత్రి వాంగ్ ఢిల్లీకి వస్తున్నారు. జాతీయ భద్రతా సలహాదారు దోవల్ తో భేటీ అవుతారు. ఈనెల 31న ప్రధాని మోడీ చైనా పర్యటన కంటే ముందుగానే ఈ పరిణామం చోటు చేసుకుంటుండడం ఆసక్తికరంగా మారుతోంది. ఎందుకంటే మాట్లాడుకునేవి చాలా ఉన్నాయి. పరిష్కరించుకునేవీ ఉన్నాయి. సో ఇటీవలి కాలంలో భారత్ చైనా ప్రతినిధులు, ప్రభుత్వ వర్గాల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు నడుస్తున్నాయి. రాజకీయంగా పరస్పర విశ్వాసం పెంచుకోవడం, సహకారాన్ని విస్తరించడం ఇవన్నీ రెండు దేశాల మధ్య బంధాన్ని మరో లెవెల్ కు తీసుకెళ్లేలా కనిపిస్తున్నాయి ట్రంప్ టారిఫ్ లకు చెక్ పెడుదామని చైనా ముందుకు రావడం, ప్రధాని మోడీ ఏడేళ్ల తర్వాత చైనాకు వెళ్లాలని డిసైడ్ అవడం, సరిహద్దు వాణిజ్యం మళ్లీ ప్రారంభించాలని అనుకోవడం, బార్డర్ లో పెట్రోలింగ్ విధానాన్ని పునరుద్ధరించడం, డైరెక్ట్ ఫ్లైట్ సర్వీసులు తిరిగి ప్రారంభించాలనుకోవడం, చైనీస్ పౌరులకు టూరిస్టుల వీసాల మంజూరుపై ముందడుగు పడడం, చైనా కంపెనీల పెట్టుబడుల నిబంధనలను సడలించాలనుకోవడం ఇవన్నీ కీలక పరిణామాలుగా కనిపిస్తున్నాయ్. సరిహద్దు వాణిజ్యం మళ్లీ మొదలు పెట్టేలా చర్చలు. ఓవరాల్ గా చూస్తే భారత్ చైనా మధ్య సరిహద్దు వాణిజ్యం, ద్వైపాక్షిక సంబంధాల్లో మెరుగుదల కనిపిస్తోంది. ముఖ్యంగా 2020 గల్వాన్ ఘర్షణ తర్వాత ఏర్పడిన ఉద్రిక్తతల నుంచి రిలీఫ్ కనిపిస్తోంది. ఈ సంబంధాలు పెరగడంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య విధానాలు, భారత్‌పై విధించిన అధిక టారిఫ్ లు కీలకంగా మారాయి. ఫస్ట్.. 2020లో గల్వాన్ ఘర్షణ తర్వాత నిలిపేసిన సరిహద్దు వాణిజ్యాన్ని పునఃప్రారంభించేందుకు చర్చలు జరుగుతున్నాయి. ఈ ట్రేడ్ ఉత్తరాఖండ్ లిపులేఖ్ పాస్, హిమాచల్ ప్రదేశ్ షిప్కీ లా పాస్, అలాగే సిక్కిం నాథు లా పాస్ ఇలా మూడు హిమాలయన్ సరిహద్దుల ద్వారా జరుగుతుంది. ఈ సరిహద్దు వాణిజ్యం విలువలో చిన్నదైనప్పటికీ రెండు దేశాల మధ్య సామాజిక ఆర్థిక సంబంధాలను మెరుగుపరచడంలో కీ సిగ్నల్ గా ఉంది. సో ఇది త్వరలో ప్రారంభించాలనుకోవడంపై చైనా రియాక్ట్ అయింది. ఈ వాణిజ్యంతో సరిహద్దు ప్రాంత వాసుల లైఫ్ క్వాలిటీని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నది చైనా. 2020కి ముందున్న పెట్రోలింగ్ విధానం పునరుద్ధరణ. భారత్ చైనా మధ్య దౌత్యపరమైన పురోగతి కూడా కనిపిస్తోంది. 2024 అక్టోబర్‌లో కుదిరిన ఒప్పందంతో 2020కి ముందు ఉన్న పెట్రోలింగ్ విధానాన్ని పునరుద్ధరించారు. ఐదేళ్ల తర్వాత ఇదొక కీలక ముందడుగుగా మారింది. అటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆగస్టు 31న షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ ? ఎస్‌సీఓ సమ్మిట్ కోసం చైనాకు వెళ్లనున్నారు. ఏడేళ్ల తర్వాత చైనా పర్యటనకు మోడీ వెళ్తుండడం ఇదే తొలిసారి. ఈ టైంలో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో భేటీ జరగనుంది. అటు 2020 నుండి నిలిపేసిన డైరెక్ట్ ఫ్లైట్ సర్వీసులు తిరిగి ప్రారంభం కానున్నాయి. రెడీగా ఉండాలని విమానయాన సంస్థలకు కేంద్రం సూచించింది కూడా. చైనాతో భారత్‌కు 85 బి. డాలర్ల వాణిజ్య లోటు. సో ఈ ప్రయత్నాలన్నీ ఆర్థిక దౌత్య సంబంధాలను బలోపేతం చేయడంలో కీలక ముందడుగుగా మారుతాయి. వాణిజ్యం, చర్చలను తిరిగి ప్రారంభించడం ద్వారా రెండు దేశాలు ఉద్రిక్తతలను తగ్గించడానికి సహకారాన్ని పెంచుకోవడానికి ఉపయోగపడనున్నాయి. అటు వాణిజ్య బంధంపైనా ఫోకస్ పెడుతున్నాయి. 2023-24లో భారత్‌కు చైనా అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. ద్వైపాక్షిక వాణిజ్యం 118.4 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అయితే ఇండియా 85 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటును ఎదుర్కొంటోంది. దీనిని తగ్గించేందుకు చైనాలో మన మెడిసిన్స్, అలాగే వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ యాక్సెస్‌ను పెంచాలని భారత్ కోరుతోంది. సో రాబోయే రోజుల్లో అన్నీ జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా అమెరికాను ఎదుర్కోవడం చైనాకు కీలకం. అందుకు భారత్ సపోర్ట్ కావాలి. అదే సమయంలో మన ప్రాధాన్యతలకు మనకు ఉన్నాయి. అయితే చైనాను పూర్తిగా నమ్మకుండా జాగ్రత్తగా వ్యవహరించడమే కీలకమైన విషయం. ట్రంప్ టారిఫ్‌లతో మారిన కథ. కొన్ని అవకాశాలు ఆటోమేటిక్ గా కలిసి వస్తాయి. ఇప్పుడు భారత్ చైనా సంబంధాల మెరుగువడంలో కూడా చాలానే కలిసి వచ్చాయి. ఈ రెండు దేశాల దౌత్య సంబంధాలకు ఈ ఏప్రిల్ లో 75 ఏళ్లు పూర్తయ్యాయి. ఆ సందర్భంగా చైనా అధ్యక్షుడు, భారత రాష్ట్రపతి పరస్పర అభినందనలు తెలుపుకోవడం దగ్గర్నుంచి ఇప్పుడు స్ట్రాటజిక్ రీ సెట్ దాకా చాలా పరిణామాలు జరుగుతున్నాయ్. రష్యా నుంచి ఆయిల్, ఆయుధాలు కొనడం ఆపకపోతే భారత్ పై 50 శాతం టారిఫ్ లు వేస్తానని ట్రంప్ ప్రకటించిన తర్వాత కథ మారింది. ఇది భారత్ అమెరికా సంబంధాలపై చాలా ఎఫెక్ట్ చూపింది. ఓవైపు పాకిస్తాన్ ను అమెరికా దగ్గర తీస్తోంది. ఇటు భారత్ చైనా మధ్య పొలిటికల్ షిఫ్ట్ కనిపిస్తోంది. చైనాపై 20 శాతం సుంకాలు, భారత్ పై 50 శాతం సుంకాలు విధించారు ట్రంప్. దీంతో ఈ రెండు దేశాలు అమెరికా ఆధిపత్యానికి చెక్ పెట్టే దిశగా కదులుతున్నాయి. తాజాగా ప్రధాని మోడీ ఇండిపెండెన్స్ డే స్పీచ్ లోనూ మనం ప్రపంచ మార్కెట్లలో మన సత్తా చాటుకోవాల్సిన టైం వచ్చిందని గుర్తు చేశారు. భారత్ ? చైనా వాణిజ్య సంబంధాల మెరుగుదల. ట్రంప్ అమెరికా ఫస్ట్ అన్న విధానం అలాగే అధిక సుంకాలు భారత్ ? చైనా మధ్య వాణిజ్య సంబంధాలు పెరగడంలో కీలక పాత్ర పోషించింది. సో తమ ఉత్పత్తులకు అమెరికా చెక్ పెడితే.. భారత్ మాత్రం అన్ని ప్రత్యామ్నాయ ఆప్షన్లు చూస్తోంది. అందుకే డైవర్సిఫికేషన్ రూల్ ఫాలో అవుతోంది. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడికి ఉత్పత్తుల్ని షిఫ్ట్ చేసే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అందులో భాగంగానే చైనాతో వాణిజ్య బంధంపై ముందడుగు వేస్తోంది. చైనీస్ పెట్టుబడులపై ఆంక్షలను సడలించడం, వాణిజ్య మార్గాలను తెలవడం వంటి చర్యలకు ఓకే చెబుతోంది.

## ప్రముఖ కవి సురేష్ బాబు తోటమళ్లకు "తెలుగు తేజం" పురస్కారం






భద్రాచలం, ఆగస్టు 26, (తెలంగాణ దిశ) : తెలంగాణ రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రముఖ కవి, కవిరత్న సురేష్ బాబు తోట మళ్లకు తెలుగు తేజం పురస్కారం అవార్డ్ లభించింది. చర్ల మండలంలోని తేగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న సురేష్ బాబు సాహిత్యంలో చేస్తున్న విశేష కృషిని గుర్తించి ఈ అవార్డును ప్రకటించినట్లు ఈ మేరకు ఆహ్వానం అందింది. ఆగస్టు 31న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడులో జరిగే సాహితీ సదస్సులో అవార్డ్ అందించనున్నట్లు శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ సీఈఓ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ ఆధ్యక్షురాలు ఈశ్వరి భూషణంలు తెలిపారు. ఇప్పటికే పలు అవార్డులు అందుకున్న సురేష్ బాబుని పలువురు అభినంచారు.

## గిరిజన గ్రామాల్లో వైద్యశాఖ సిబ్బంది అలర్టుగా ఉండాలి

### - ఐటిడిఏ పీవో రాహుల్





భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 26, (తెలంగాణ దిశ) :ఏజెన్సీ గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న మెడికల్ అధికారులు అందరూ మీ పరిధిలో ఉన్న సంక్షేమ ఆశ్రమ పాఠశాల వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు తప్పనిసరిగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి అందరికీ వైద్యం పరీక్షలు నిర్వహించాలని ఐటిడిఏ పీవో రాహుల్ ఆదేశించారు. ఐటిడిఏ సమావేశ మందిరంలో మెడికల్ అధికారులతో సమావేశమైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో నివసించే ఆదివాసి గిరిజన గ్రామాల్లోని వైరల్ ఫీవర్స్ అధికంగా విశ్రమిస్తున్నాయని అందుకు వైద్య శాఖ సిబ్బంది ప్రత్యేక బాధ్యత వహిస్తూ పి హెచ్ సి లకు వచ్చే రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి సరిపడా మందులు అందించాలని ఆయన కోరారు, అంతేకాకుండా అన్ని పిహెచ్ సిలలో పాము కాటు గాని కుక్క కాటు గాని సరిపడా మందులు ఉండే విధంగా వైద్య అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా గ్రామాల్లోని డెంగ్యూ, మలేరియా థైరాయిడ్ వంటి వ్యాధులు సోకిన వ్యక్తులకు రక్త నమూనాలను సేకరించి వ్యాధి నిర్ధారణ అయితే ఆ గ్రామంలో తప్పని సరిగా మెడికల్ క్యాంపు నిర్వహించి గ్రామ మొత్తానికి రక్త నమూనాలు సేకరించి గ్రామంలోని ప్రజలకు శుభ్రత గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ఆ గ్రామంలోని తప్పనిసరిగా ఫాగింగ్ చేయించాలన్నారు. డెంగ్యూ మలేరియా కేసులు ఉన్నట్టు తెలిస్తే తప్పనిసరిగా మలేరియా అధికారికి సంబంధిత ఎంపీడీవోకి తెలియజేయాలని సూచించారు. గ్రామపంచాయతీ సహకారంతో ఆ గ్రామంలోని డ్రైనేజీలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేల చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్ వాడి సెంటర్ల ద్వారా గర్భిణీ స్త్రీలకు బాలామృతం అలాగే చిన్నారులకు రక్తహీనత కలగకుండా న్యూట్రిషన్ ఆహారం అందేలా చూడాలని ప్రతి మెడికల్ ఆఫీసర్ తప్పనిసరిగా అంగన్ వాడి సెంటర్లను సందర్శించాలని ఆయన సూచించారు.

## స్మశాన వాటికకు మరో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించాలి

### - ఇప్పటికే కేటాయించిన 1.20 స్థలానికి హద్దులు నిర్ణయించాలి



కుత్బుల్లాపూర్, ఆగస్టు 26, (తెలంగాణ దిశ) :బాచుపల్లి స్మశాన వాటికకు మరో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరుతూ సనాతన ధర్మ సేన ప్రతినిధులు మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హిందువుల గ్రేవి యార్డు ధార్మిక కార్యక్రమాలకు కేటాయించిన స్థలం యొక్క హద్దులను నిర్ణయించాలని కోరారు. 2023లో ఆర్డీఓ పంచనామా ప్రకారం న్యాయ బద్ధంగా రావలసిన 3.20 ఎకరాల భూమికి 1.20 ఎకరాల స్థలాన్ని మాత్రమే చూపించారని తెలిపారు. అదేవిధంగా మరో వర్గానికి రెండు రోజుల క్రితం స్మశాన వాటిక స్థలం హద్దులను నిర్ణయించారని తెలిపారు. హిందువుల స్మశాన వాటిక సలహద్దులను ఎందుకు నిర్ణయించడం లేదని ప్రశ్నించారు. ఒకటే ఉత్తర్వులలో పేర్కొన్న విధంగా ఆయా మతాలకు స్థలాల హద్దులను నిర్ణయించాల్సి ఉండగా హిందూ స్మశాన వాటికకు హద్దులు నిర్ణయించలేదన్నారు. కొంతమంది ఆ స్థలంలో అక్రమ కట్టడాల నిర్మించి ఒక్కొక్క దాన్ని రూ. 20 నుండి 50 లక్షల అమ్మడానికి సిద్ధంగా ఉన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాంటి వారి పైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు స్పందించిన అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి మిగిలిన రెండు ఎకరాలను కూడా త్వరలోనే కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు వాడు తెలిపారు. అదే విధంగా ప్రస్తుతం కేటాయించిన 1.20 ఎకరాల భూమి యొక్క హద్దులను వెంటనే ఏర్పాటు చేయాలని స్థానిక రెవిన్యూ ఇన్ స్పెక్టర్, సర్వేయర్ కు ఆదేశాలను జారీ చేశారని వివరించారు. అదే విధంగా స్థల హద్దుల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని ఆదేశించినట్లు వారు తెలిపారు. దీంతో సనాతన ధర్మ సేన ప్రతినిధులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## నిమజ్జన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలి : డిసిపి పద్మజ



కాప్రా, ఆగస్టు 26, (తెలంగాణ దిశ) : నిమజ్జన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని మల్కాజిగిరి డిసిపి పద్మజసూచించారు.కాప్రా చెరువులో నిమజ్జన ఏర్పాట్లను మంగళవారం ఆమె పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా చెరువులోకి విగ్రహాలు లోపలికి వచ్చే దారి, నిమజ్జనం తర్వాత బయటకు వెళ్లే దారులను పరిశీలించారు. ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బందులు కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించా రు. క్రేన్లు, విద్యుత్ దీపాలు, తాగునీరు, వైద్య సదుపాయం తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఏసీపి వెంకట్ రెడ్డి, కుషాయిగూడ ఇన్ స్పెక్టర్ ఎల్. భాస్కర్ రెడ్డి, సెక్టార్ ఎస్ ఐ సుధాకర్ రెడ్డి, జిహెచ్ఎంసి, విద్యుత్తు శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### కమాన్ పూర్ మండల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇరుగురాల రాజు

కమాన్ పూర్,తెలంగాణ దిశ : పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీవర్షాలకు కమాన్ పూర్ మండలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,వర్షాల వల్ల వాతావరణంలో మార్పులు పరిసరాల అపరిశుభ్ర త కారణం గా దోమలు, ఈగలు పెరిగి అనేక వైరస్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని యూత్ కాంగ్రెస్ కమాన్ పూర్ మండల్ ప్రధాన కార్యదర్శి ఇరుగురాల రాజు తెలిపారుఅయన మాట్లాడుతూ. రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి ఆదేశాల మేరకు ప్రస్తుతం వర్షాలు ఎక్కువగా ఉన్నందున సీజనల్ వ్యాధుల ప్రభావం ఎక్కువగా వుంది, ప్రజలు పరిశుభ్రత పాటించడం ఎంతైనా అవసరం అన్నారు అలాగే మండలంలో వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వివిధ రకాల వ్యాధులను నిర్ధారణ చేయు రక్త పరీక్షలు చేయించుకోవ చ్చునన్నారు. మందులు అందుబాటులో ఉన్నాయని ప్రజలు అనారోగ్యం పాలైనప్పుడు ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బు వృధా చేసుకోవద్దన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడు 10లక్షల వరకు ఉచిత వైద్యం పొందవచ్చు న్నారు. ప్రజలు అందుబాటులో ఉన్న ప్రభుత్వ, ఆరోగ్యశ్రీ అం దుబాటులో ఉన్న ఆసుపత్రిలో వైద్య సేవలు వినియోగించుకోవాల న్నారు. ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు వెంటనే ఆరోగ్య కేంద్రాల్లో సంప్రదించి మెరుగైన చికిత్స పొందాలని కోరారు.

## రైతుల పట్ల కేంద్రం వివక్షత తగదు

### – ఎమ్మెల్యే చింత కుంట విజయరామణారావు

పెద్దపలి,తెలంగాణ దిశ : హైదరాబాద్ లోని అసెంబ్లీ సిఎల్. పిమీడియా పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ గారు, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపాతి రెడ్డితకలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయరామణారావు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ నిత్యం రాజకీయాల గురించి మాట్లాడే కిషన్ రెడ్డి, బండి సంజయ్ బిజెపి కేంద్రమంత్రులు మిగతా బిజెపి ఎంపీలు తెలంగాణకు యూరియా అందించడంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. ఇప్పటి వరకు రెండు లక్షల 69 వేల మెట్రిక్ టన్నులోటువరకు తెలంగాణ రాష్ట్రానికి యూరియా ఉన్నదని దానికి కారణం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వమేనన్నారు. ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు ఎనిమిది లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరపరా చేయవలసి ఉండగా ఇప్పటివరకు స్వదేశీ యూరియా నాలుగు లక్షల 34 వేల టన్నులు, దిగుమతి యూరియా మూడు లక్షల 96 మెట్రిక్ టన్నులు కాగా స్వదేశీ యూరియాలో 327 వేల మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి రెండు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఈరోజు వరకు సరఫరా అయింద న్నారు.ఆర్ ఎఫ్ సి ఎల్ లో 145పని దినాల్లో కేవలం 78 రోజుల్లో ఉత్పత్తి జరగకపోవ దంతోనే రాష్ట్రానికి తరపున కావాల్సిన యూరియా ఈరోజు వరకు కూడా సరఫరా కాలేదన్నారు బయట నుండి రావల సిన యూరియా ఏదైతే ఉన్నదో యూరియా రావడానికి కేంద్ర ప్రభు త్వం ఎలాంటి సహకారం రాష్ట్రానికి ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. యూరియా ఇంకా దిగుమతి చేయలేకపోయారని తక్షణమే దిగుమతి చేయాలని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు మాసాల కిందనే జేపీ నడ్డాను కలిసి విన్నవించిన కూడా కేంద్రం ఇప్పటివరకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. ఇక్కడి యూరియాను ఒక పద్ధతి ప్రకారంగా రాష్ట్రంలో ట్రాన్స్పోర్ట్ పెట్టి ఎక్కడ పక్కదారి పట్టకుండా ఏ రైతులకు కూడా ఇబ్బంది లేకుండా చేసే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంటే బిఆర్ఎస్ పార్టీ ఏదో రకంగా కాంగ్రెస్ పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తుందిని విమర్శించారు.

## కారులో భారీ కుదుపు తప్పదా..!

హైదరాబాద్,తెలంగాణ దిశ : తెలంగాణలో రాజకీయాలు ముదిరిపాకాన పడ్డాయా? కాళేశ్వరం రిపోర్టు అసెంబ్లీలో పెడితే బీఆర్ఎస్ ఖాళీఅవుతుందా?మరో నలుగురు మాజీ ఎమ్మెల్యేలు జంపింగ్ అయ్యే ందుకు ప్లాన్ చేస్తున్నారా? రేపో మాపో కాషాయ కండువా కప్పు కునేందుకు ఆయా నేతలు సిద్ధమయ్యారా? వీరితోపాటు ఐదుగురు ఎమ్మెల్యేలు ఉన్నారా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. అధికారం పోయి ఏడాది తర్వాత కారు పార్టీ భారీ కుదుపులను లోనవుతోంది. కీలక నేతలపై రకరకాల కేసులు వెంటాడుతున్నాయి. ఈ నేపథ్యంలో పార్టీ మారేందుకు సిద్ధమైనట్టు సంకేతాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కారు దిగేశారు. కమలం గూటికి వెళ్లిపోయారు. రేపో మాపో మరో ముగ్గురు ఎమ్మెల్యేలు సిద్ధమైనట్టు తెలుస్తోంది. ఫామ్ హౌస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో గువ్వల బాలరాజు, పైలెట్ రోహిత్ రెడ్డి, రేగా కాంతారావు, బీరం హర్షవర్ధన్ రెడ్డిలు కీలకంగా వ్యవహరించారు. ఇప్పుడు ఆయా నేతలు కమలం తీర్థం పుచ్చుకోవాలని ఆలోచన చేస్తున్నారు. ఇప్పటికే గువ్వల పార్టీ మారిపోయారు. నేతలు ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక కారణాలు చాలానే ఉన్నాయని కారు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాళేశ్వరం నివేదిక అసెంబ్లీలో చర్చకు పెడితే తమ పార్టీకి ఇబ్బందులు తప్పవన్నది కొందరు నేతల మాట. దానిపై దర్యాప్తుకు ఆదేశిస్తే కేసీఆర్, హరీష్‌రావులకు ఇబ్బందులు తప్పవని అంటున్నారు.. ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసు వెంటాడుతోందని, ఇంకోవైపు ఫార్ములా కేసు వర్కింగ్ ప్రెసిడెంట్ మెడకు చుట్టుకుందని అంటున్నారు. పరిస్థితి గమనించిన ఆ పార్టీ నేతలు ముందుగా తట్టా బుట్టా సర్దుకుని వలస పోయేందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది. కొద్దిరోజుల కిందట మీడియా మాట్లాడిన తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. మా పార్టీలోకి వచ్చేందుకు బీఆర్ఎస్ నుంచి దాదాపు డజను మంది నేతలు రెడీ ఉన్నారని చెప్పారు. అందులో ఐదుగురు ఎమ్మెల్యేలు ఉన్నారట. ఈ నేపథ్యంలో మాజీలు తమ దారి చూసుకుంటున్నారని అంటున్నారు. ఇప్పటికే బీజేపీ పెద్దలతో ఆయా నేతలు టచ్‌లో ఉన్నట్లు చెబుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నాటికి ఆయా నేతలు పార్టీ మారినా ఆశ్చర్యపో నక్కర్లేదని అంటున్నారు. మాజీలు పార్టీలు మారడంతో ఏం చెయ్యాలో తెలియని పరిస్థితిలో బీఆర్ఎస్ పడింది.

# లూపస్ వ్యాధి ప్రజల్లో అవగాహన ఉందా...?





**మహబూబాబాద్,తెలంగాణ దిశ :** లూపస్అనే సమస్య రోగ నిరోధక శక్తి వ్యవస్థ తక్కువగా ఉన్న వారిలో ఈ సమస్య వయసుతో సంబంధం లేకుండా ఆడ, మగవారిలో ప్రభావం చూపే సమస్య లూపర్స్. లూపస్ సమస్య అందరిలో ఒకే విధంగా రాకపోవచ్చు

లూపస్ లక్షణాలు: సిస్టమ్యాటిక్ లూపస్,ఈసమస్య వస్తే శరీరం ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండటం, శ రీరంలో జాయింట్ పెయిన్స్, మూత్రంలో ప్రోటీన్స్ పోవడం, ఎక్కువగా బిపి ఉండడం, జుట్టు ఊడిపోవడం,ముఖంపైన (బటర్ఫ్లైర్యాషెస్) సీతాకోక చిలకల ఉండేఆకృతితో దద్దులు రావడం,తలలో ఒక వైపుతలనొప్పి, శరీరంలో రక్తం తగ్గడంతో పాటు, గుండె అధికముగా కొట్టుకోవ డం, కిడ్నీకి సంబంధించిన సమస్యలతో వాపు రావడం, నీరసంగా ఉండటం, లివర్ సమస్య, ఎక్కువ దూరం నడవక పోవడం, కూర్చొని లేవక పోవడంశరీరం లోని రోగనిరోధక శక్తి వ్యవస్థ అదుపు తప్పడంతోఒక అవయవం మీదనే కాకుండా శరీరంలో ఉండే మెదడు, కళ్ళు,గుండె, కిడ్నీలు, చర్మం, శరీరంలోని (అన్ని జాయింట్లలో)రెం డు ఎముకల మధ్య కలయిక భాగంలో నొప్పి, ఇలా ఒక్కొక్కరిలో ఒక విధముగా బయట పడే అవకాశం ఉన్నా సమస్య లూపస్.

లూపస్ వ్యాధి అంటూ వ్యాధి కాదు : ఈ సమస్య వచ్చిన వారిని తాకితే ఇంకొకరికి వ్యాపించదు, వారసత్వం లో వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉండును, లేదా, శరీరంలో రోగ నిరోధక శక్తి వ్యవస్థా పని చేయక పోవడం తో లక్షణాలు బయట పడును. అవగాహనా లోపంతో అందని సరేనా వైద్యం : శరీరంలో సాధారణంగా వచ్చే సమస్యల ఉండడంతో దగ్గరలోనే ఆస్పత్రికి వెళ్లి సాధారణ వైద్యం చేయించు కొని వెళ్లి పోవడం జరుగు తుంది, సమస్య పూర్తిగా తగ్గక పోవడం తో ఆస్పత్రికి వెళ్తూ వస్తూ ఉంటారు.

వ్యాధి నిర్ధారణ కు టెస్టులు తప్పని సరి: కొన్ని ప్రత్యేకమైన పరీక్షల ద్వార మాత్రమే వ్యాధి నిర్ధారణ జరుగును రక్తం, మూత్రం, బోన్ మ్యరో తో మాత్రమే ఈ యొక్క లూపస్ వ్యాధి బయట పడుతుంది.

లూపస్ సమస్య అవగహన :

లూపస్ సమస్య గురించి అర్థమయ్యేలా చెప్పాలంటే (ఉదాహరణకు) మన దేశ ఆర్మీ సైనికులు, బార్డర్ లో కాపలా కాస్తూ మన దేశాన్ని కాపాడు తుంటారు, పక్క దేశం వారు మన దేశంపైన దాడి చేస్తే, ఎదురు దాడి చేస్తారు, సిస్టమాటిక్ లూపస్ విషయానికొస్తే, మన దేశన్ని కాపాడే ఆర్మీ సైనికులు మన దేశం పైననే దాడి చేస్తే జరిగే నష్టం ఏ విధంగా ఉంటుందో, సిస్టమాటిక్ లూపస్ వలన బయట నుండి క్రిమి, కీటకాలు శరీరంలోనికి వచ్చినట్లయితే చంపే రక్షణ వలయం ప్రతి శరీరనికి ఉంటుంది, క్రిమి కీటకాలు ఏమి రాక పోయినా మన శరీరంలో ఉన్న రక్షణ వలయం మన శరీరం పైన దాడి చేస్తే కలిగే నష్టమే ఈ యొక్క సిస్టమేటిక్ లూపర్స్

వైద్యుల్లో అవగాహన లోపం : సిస్టమేటిక్ లూపాస్ సమస్య అతి తక్కువ మంది వైద్యులకు మాత్రమే అవగాహన ఉండడంతో ఈ సమస్య లక్షణాలతో వైద్యానికి వచ్చేవారిని గుర్తించక పోవడం గమనార్హం.

లూపస్ వ్యాధి బాదితులను ప్రభుత్వం అదుకోవాలి: ప్రభుత్వం ఈ యొక్క సమస్యను ప్రత్యేకంగా గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రి నందు రుమటాలజిస్ట్ డాక్టర్లను ఏర్పాటు చేయ వలసినదిగా, తెల్ల రేషన్ కార్డు తో అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి, ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం పూర్తి ఉచితంగా చేసే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతూ,ఖర్చుల నిమిత్తం నెలవారి పింఛన్ ఏర్పాటు చేసి ఆదు కోవాలని ఈ సమస్య తో బాధపడే ప్రజలందరు, తెలంగాణ ప్రభుత్వ నికి విన్నవించడం జరుగు తుంది.

ప్రస్తుతం వెద్యం లభించే చోటు, వైద్యానికి వెళ్తున్న వారిలో నిరాశ ?: ఈ యొక్క సమస్యకు నిమ్స్ హాస్పటల్ నందు వైద్యం కలదు, ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు డ్యూటీ ల వారీగా మారుతున్నందున, సిస్టమాటిక్ లూపస్ సమస్యతో బాధపడే ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో స్థిరంగా ఉండే వైద్యుడి వద్దకు సమస్య పరిష్కారం కొరకు జీవిత కాలం తిరగవలసి ఉన్నందున ఖర్చుతో కూడిన సమస్య లూపస్ అవ్వడం తో ప్రభుత్వం పేద ప్రజల పైన జాలి శ్రద్ధ చూపి రేషన్ కార్డ్ వెంట తీసుకొని వెళితే ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా వైద్యం చేసే విధంగా లూపర్స్ అనే సమస్యను ఆరోగ్యశ్రీ లో చేర్చాలని కోరుతున్నారు ప్రజలు. వెద్యలో ఆధునికథతో ఎక్కువ కాలం జీవించే అవకాశం: లూపస్ అనే సమస్య కు స్టెరాయిడ్స్ కూడా ఉండడం తో ఈ సమస్యతో బాధపడే వారు ఎక్కువ కాలం జీవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి, సమస్య వచ్చిన వారు మనోధైర్యాన్ని కోల్పోకుండా వైద్యుని సలపలతో మందులు వాడుతూ,సన్‌లోషన్ వాడుతు, వ్యాయామాలు,యోగా, వంటివి చేస్తూ,ఎండలో తిరక్కుండా,చికెన్, మటన్ తక్కు వగా తీసుకుం టూ, చేపలుఎక్కువగా తింటూ, ప్రోటీన్స్,సివిటమిన్ తో కూడిన ఆహారం తీసుకుంటే జీవిత కాలం పెరుగుతుంది.డాక్టర్ సూచనల తోజీవిత కాలం వైద్యం: మందులు వాడేసిన నా ఆరోగ్యంచాలా బాగుంది, అనుకోని నిర్లక్ష్యం చేస్తే జీవితాన్ని కోల్పోయే పరిస్థితి, డాక్టర్ సూచనలను పాటిస్తే మెరుగైన జీవితం వారి సొంతం.

**– ఇండ్ల మహేష్ ముదిరాజ్, 9885942502**

# డాగ్ డ్రామాలకు తెరపడినట్టేనా..?

సుప్రీంకోర్టు తీర్పు ఒక్కటే దేశంలో పెద్ద డ్రామాకు కారణమైపోయిందిదేశరాజధాని ఢిల్లీలో ఒక్క వీధి కుక్క కూడా కన్పించరాదని, షెల్టర్ హోమ్‌లకు తరలించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలు ప్రకంపనలు రేపుతున్నాయి. జంతు ప్రేమికులతో పాటు పలువురు సెలబ్రిటీలు సుప్రీం నిర్ణయాన్ని తప్పుపడుతున్నారు. ఇది ఆచరణ సాధ్యం కాదన్నారు మాజీ కేంద్ర మంత్రి మేనకాగాంధీ.కుక్క కాట్లు దడ పుట్టిస్తున్న వైనంపై మరోసారి చర్చ మొదలైంది. దేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు దిల్లీ ప్రభుత్వానికి ఇచ్చిన ఆదేశాలతో ఈ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. దేశ రాజధాని దిల్లీలో దాదాపు 55వేలకుపైగా వీధి కుక్కలు ఉండగా, 5వేల వీధికుక్కల కోసమే షెల్టర్ల ఏర్పాటుకు సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చింది. దీంతో 8 వారాల్లోగా డాగ్ షెల్టర్లను ఏర్పాటుచేసే పనిని దిల్లీ మున్సిపల్ వ్యవహారాల విభాగం మొదలుపెట్టింది. కోపంతో, అహేతుకంగా సుప్రీంకోర్టు ఈ ఆదేశాలను ఇచ్చిందని జంతుహక్కుల కార్యకర్త, బీజేపీ నాయకురాలు మేనకాగాంధీ విమర్శించారు . తీర్పు ఏమంటుందో కూడా చదవకుండానే కొందరు సెలబ్రిటీలు "ఓహ్ మై గాడ్? డాగీ లవర్స్, రైజ్ అండ్ ప్రొటెస్ట్!" మోడ్‌లోకి వెళ్లిపోయారు. తీర్పు ఏమిటంటే? ఢిల్లీ ఔఅఖీ పరిధిలో వీధి కుక్కలను సురక్షితంగా ప్రత్యేక షెల్టర్లలో ఉంచండి. రోడ్ల మీద తిరగనివ్వకండి. అంతే! కానీ వీరి రియాక్షన్ చూస్తే, సుప్రీంకోర్టు "ఇవన్నీ ఎగుమతి చేసి మంగళగ్రహానికి పంపించాలి" అన్నట్లుంది.ఇన్స్టాగ్రామ్ స్టోరీస్, ట్విట్టర్ థ్రెడ్స్, ఫోటోషూట్‌లతో కుక్కల పట్ల తమ "దయ"ని ఎగుమతి చేస్తూ ఉన్నారు. ఎవరో ఒకరు కాఫీ మగ్ పట్టుకుని, పక్కన ఫ్లఫీ కుక్కతో "స్టాప్ కేనైన్ క్రైమ్" అని హ్యాష్‌ట్యాగ్? మరొకరు బ్లాక్ అండ్ వైట్ సెల్ఫీతో "డాగ్స్ ఆర్ పీపుల్ టూ" అంటూ పోస్ట్? ఇంకొకరు ఏకంగా "రేపిస్టుల్ని వదిలేస్తారు, కుక్కల్ని మాత్రం?" అనే హ్యాష్‌ట్యాగ్ వేసి రివల్యూషనరీగా ఫీల్ అవుతున్నారు.ఇళ్లలో పెంచుకునే కుక్కలకే ఈ స్థాయి జాగ్రత్తలు ఉంటే, వీధికుక్కల పరిస్థితి ఎలా ఉంటుందో అందరికీ తెలుసు. పిల్లల్ని స్కూల్‌కు పంపేటప్పుడు, ఉదయం జాగింగ్‌కి వెళ్లేటప్పుడు, లేదా పేపర్ తీసుకురావడానికి బయటకు వస్తే, ఒక్కసారిగా "బౌ? బౌ? బౌ?" అంటూ 6 మంది గుంపుగా చుట్టేస్తే వచ్చే ఫీల్‌కి ఈ స్మైల్-పోస్ట్‌లో చోటు ఎక్కడ?"రోడ్డుపై కుక్కలకు ఆహారం పెడితే ఎందుకు ఇంటికి తీసుకెళ్లి పెట్టరని?" ఈ ప్రశ్న విన్న వెంటనే చాలామంది సెలబ్రెటీల నోటి వెంట మాట రాదు.. "ఓ? ఆ? మా ఇంట్లో స్పేస్ లేదు".. "మేము లవ్ చేస్తాం కానీ హ్యాండిల్ చేయలేం" అంటారు. ఇంకొందరు "ఫ్లాట్స్‌లో పెట్స్ ఆలౌడ్ కాదు" ఇలా సమాధానమిస్తారు. మొత్తానికి వీరందరికీ కుక్కల మీద ప్రేమ ఉంది, కానీ రిమోట్ కంట్రోల్ ప్రేమ.. దూరం నుంచే ఫీల్ అవ్వాలి.ఈ డాగ్-డ్రామా చూస్తుంటే, వీధికుక్కల సమస్య కన్నా వీధి సెలబ్రిటీల సమస్య ఎక్కువగా ఉంది అనిపిస్తుంది. కుక్కల్ని నిజంగా ప్రేమిస్తే? ఒక్కొక్కరు నాలుగు కుక్కలు దత్తత తీసుకుంటే ఔఅఖీలోని సమస్య సాల్వ్ అయిపోతుంది. కానీ అలా చేయటానికి ఎవరికీ టైమ్ లేదు. కుక్కల కోసం కన్నీరు కార్చటానికి మాత్రం టైమ్ కేటాయిస్తారు? ఎందుకంటే అది కెమెరా ఫ్రెండ్లీ కాబట్టి!భారత రాజ్యాంగం చాలా మహోన్నతమైంది. అది మూగజీవాలు, జంతువుల పరిరక్షణకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది. జంతువుల సంక్షేమం, పరిరక్షణతో పాటు, వాటికి వ్యాధులు



ప్రబలకుండా చర్యలు చేపట్టే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలకు కేటాయిస్తున్నామని రాజ్యాంగంలోని ఆర్టికల్ 246(3) చెబుతోంది. యానిమల్ బర్త్ కంట్రోల్ (ఃఅ) కార్యక్రమం ద్వారా వీధి కుక్కల నియంత్రణకు స్థానిక సంస్థలు చర్యలు చేపట్టాలని రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 (డబ్ల్యూ), ఆర్టికల్ 246 అంటున్నాయి."కుక్క కాటు కేసులు దేశంలో పెరిగిపోతుండటం ఆందోళనకర అంశం. దీనివల్ల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. తీవ్రమైన భయాన్ని వీధి కుక్కలు సృష్టిస్తున్నాయి. ఈ పరిస్థితిని ఆపాలి. దిల్లీ, జాతీయ రాజధాని ప్రాంతం (ఔఅఖీ)లోని వీధి కుక్కలను పట్టుకొని, ప్రత్యేకమైన డాగ్ షెల్టర్లకు తరలించాలి. ఇందుకోసం దిల్లీ మున్సిపల్ విభాగం 5వేల డాగ్ షెల్టర్లను 8 వారాల్లోగా ఏర్పాటు చేయాలి. కుక్కలకు బర్త్ కంట్రోల్ ఆపరేషన్లు చేసేందుకు అవసరమైన మానవ వనరులను, పశు వైద్యులను సమకూర్చుకోవాలి. డాగ్ షెల్టర్లు వేదికగా దీర్ఘకాలం పాటు కుక్కల పోషణ కోసం ఏర్పాట్లు చేయాలి.

ఆసక్తి కలిగిన వారికి వాటిని దత్తత ఇచ్చే ప్రణాళికలను సైతం సిద్ధం చేసుకోవాలి" అని తాజాగా సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.మనదేశంలో నిత్యం ఎంతోమందిని వీధికుక్కలు కరుస్తున్నాయి. అవి కరవడంతో కొందరు రేబిస్ వ్యాధి బారినపడుతున్నారు. మరికొందరు సకాలంలో చికిత్స అందక చనిపోతున్నారు. పలువురు తీవ్ర గాయాలతో సతమతం అవుతున్నారు. 2022 సంవత్సరం నుంచి 2024 సంవత్సరం మధ్యకాలంలో భారత్‌లో దాదాపు 89 లక్షలకుపైగా కుక్క కాటు కేసులు నమోదయ్యాయి. 2022లో 21.8 లక్షలు, 2023లో 30.5 లక్షలు, 2024లో 37.1 లక్షల కుక్క కాటు కేసులు నమోదవడం గమనార్హం. అంటే ఈ కేసులు ఏటా పెరుగుతూపోయాయి. ఆ మూడేళ్లలో దేశంలో ఏకంగా45 శాతం మేర కుక్కకాటు ఘటనలు పెరిగాయి. 2022-2024 మధ్యకాలంలో అత్యధికంగా కుక్క కాటు కేసులు నమోదైన టాప్-10 రాష్ట్రాల్లో మహారాష్ట్ర (13.5 లక్షలు), తమిళనాడు (12.8 లక్షలు), గుజరాత్(8.40 లక్షలు), కర్ణాటక(7.57 లక్షలు), ఆంధ్రప్రదేశ్(6.49 లక్షలు),బిహార్(6.47 లక్షలు), ఉత్తరప్రదేశ్ (5.85లక్షలు),తెలంగాణ(3.33 లక్షలు),రాజస్థాన్ (3.32 లక్షలు), ఒడిశా (3.25 లక్షలు) ఉన్నాయి. 2022- 2024 మధ్యకాలంలో లద్దాఖ్, మిజోరం, నాగాలాండ్, అండమాన్ నికోబార్‌లలో 10వేలలోపే కుక్కకాటు కేసులు నమోదయ్యాయి. ఈ వ్యవధిలో లక్షద్వీప్‌లో ఒక్క కుక్కకాటు కేసు కూడా నమోదు కాకపోవడం గమనార్హం.కుక్క కాటుకు గురైన వారికి ఇన్ఫెక్షన్ వల్ల రేబిస్ వ్యాధి వచ్చేముప్పు ఉంటుంది. దీనివల్ల ఏటా ప్రపంచవ్యా ప్తంగా దాదాపు 59వేల. మరణాలు సంభవిస్తుంటాయి. 2022 సంవత్సరం నుంచి 2024 సంవత్సరం మధ్యకాలంలో భారత్‌లో 125 మంది రేబిస్‌తో చనిపోయారు. ఈ మరణాలు అత్యధికంగా సంభవించిన టాప్-10 రాష్ట్రాల్లో మహారాష్ట్ర (35), కర్ణాటక (12), మధ్యప్రదేశ్ (9), తమిళనాడు (9), ఉత్తరప్రదేశ్ (9), బిహార్ (6), మణిపూర్ (6), హిమాచల్ ప్రదేశ్ (5), మేఘాలయ (5), ఆంధ్రప్రదేశ్ (4) ఉన్నాయి. మహారాష్ట్రలో 2022లో 7, 2023లో 14, 2024లో 14 రేబిస్ మరణాలు చోటుచేసుకున్నాయి.



# ఆ ప్రాంతాల్లో భూముల ధరలు రెట్టింపు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** భూముల మార్కెట్ విలువ పెంపుపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ ఓఆర్ఆర్ పరిధిలో ఉన్న స్థిరాస్తుల మార్కెట్ విలువను సవరించాలని స్టాంపులు, రిజిస్ట్రే షన్ల శాఖ నిర్ణయించింది. ప్రభుత్వ మార్కెట్ విలువకు, బహిరంగ మార్కెట్ ధరకు మధ్య ఉన్న భారీ వ్యత్యాసాన్ని తగ్గించడమే ఈ సవరణ ప్రధాన లక్ష్యం. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖపై సమీక్ష నిర్వహించిన వెంటనే ఈ ప్రక్రియను ప్రారంభించారు.స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజీవ్ గాంధీ హన్మంతు జిల్లా రిజిస్ట్రార్లు క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ మార్కెట్ విలువ సవరణ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ), సికింద్రాబాద్ కంటోన్మెంట్, ఇరవై మున్సిపాలిటీలు, ఏడు నగర పాలక సంస్థల పరిధిలో జరగనుంది. జిల్లా రిజిస్ట్రార్ల నివేదిక అందిన వెంటనే కొత్త మార్కెట్ విలువలను అమల్లోకి తీసుకురానున్నారు. నివాస ప్రాంతాల మార్కెట్ విలువ ఒకే తరహాలో నిర్ణయించబడు తుంది. ప్రధాన రహదారుల పక్కన ఉన్న కాలనీలు, బజార్లలోని స్థిరాస్తులను వాణిజ్య పరంగా పరిగణిస్తారు. స్థానిక సంస్థల పరిధిలోకి కొత్తగా వచ్చిన గ్రామాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులను బట్టి సవరణపై నిర్ణయం తీసుకుం టారు. కొన్నిచోట్ల బహిరంగ మార్కెట్ విలువ కన్నా ప్రభుత్వ మార్కెట్ విలువ ఎక్కువగా ఉందని ఫిర్యాదులు రావడం తో, అటువంటి ప్రాంతాల్లో వాస్తవ విలువను నమోదు చేయాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశించారు.ఓఆర్ఆర్ లోపల, వెలుపల ప్రాంతాల్లోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచే స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు 60 శాతం రాబడి వస్తోంది. ఈ మార్కెట్ విలువ సవరణ ద్వారా ప్రభుత్వానికి అదనంగా దాదాపు రూ. 2వేల కోట్లవరకు ఆదా యంపెరిగే అవకాశం ఉందనిఅంచనా. మేడ్చల్, నాగారం, పోచారం, తూముకుంట, ఆదిభట్ల, జల్‌పల్లి, దమ్మాయిగూడ, దుండిగల్, ఘట్‌కే సర్, గుండ్లపోచంపల్లి, కొంపల్లి, మణికొండ, నార్సింగి, పెద్ద అంబర్ పేట, శంషాబాద్, అమీన్‌పూర్, బొల్లారం, తెల్లాపూర్, తుక్కుగూడ, తుర్కయాంజల్ మున్సిపాలిటీల్లో మార్కెట్ విలువ పెంచనున్నారు. నిజాంపేట, ఫీర్జాదిగూడ, బోడుప్పల్, జవహర్‌నగర్, బడంగ్‌పేట, మీర్‌పేట, బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్లలోనూ పెంపు ఉంటుంది.

# సింగిల్ విండో ఎన్నికలెప్పుడు?

**నిజామాబాద్,తెలంగాణ దిశ :** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్) పాలకవర్గాల పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో ఆపాలకవర్గ పోస్టులను నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేసేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయాలని భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.రాష్ట్రవ్యాప్తంగా 905 సొసైటీలో ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు నిర్వహించి, చైర్మన్ తో పాటు డైరెక్టర్లను ఎన్నుకుంటారు. ప్రస్తుతం నడుస్తున్న పాలకవర్గం పదవీకాలాన్ని ఇదివరకే పొడిగిం చారు. అయితే ఈ పదవీకాలం మరో 6 నెలల పాటు పొడిగించే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ లోపు నామినేటెడ్ పద్ధతిలో పాలక ఏర్పాటుకు అవసరమైన చర్యలకు ఉపక్రమించవచ్చని తెలుస్తోంది. ఈ పద్ధతి ఏపీ లో ఇదివరకే కొనసాగిస్తున్నారు. ఎన్నికల ద్వారా పాలకవర్గాన్ని గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేశారు. వారే ప్రస్తుతం కొసాగుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం పాలకవర్గ చైర్మన్లు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరారు. సొసైటీ ఎన్నికల్లో పోటీ చేసి గెలవడం కన్నా, నామినేటెడ్ పోస్టుల ద్వారా పదవి దక్కించుకోవడమే మంచిదని వారిలో కొంతమంది అభిప్రాయపడుతున్నారు. నామినేటెడ్ ద్వారా అయితే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎక్కువ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు అవకాశముంటుందని పార్టీ నాయకులు సైతం సూచిస్తున్నారు. మార్కెట్ కమిటీ ల మాదిరిగా సొసైటీలకు కూడా రిజర్వేషన్ పద్ధతిలో పదవులను పంపిణీ చేయడం వల్ల పార్టీ నాయకులకు, మద్దతుదారులకు లాభం చేకూరుతుందని భావిస్తున్నారు. నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్న వారితో పాలకవర్గాన్ని భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే ఆ పదవులను పొందేందుకు సొసైటీలలో సభ్యత్వం ఉన్న విపక్ష మద్దతుదారులు కాంగ్రెస్ గడప తొక్కేందుకు ఆస్కారం ఉంటుందని భావిస్తున్నారు. ఆ విధంగా కూడా విపక్షాలకు మద్దతు పలికే వారిని తనవైపుకు తిప్పుకోవచ్చని వ్యూహరచన చేస్తున్నట్లు తెలుస్తోంది.ఏదో రూపంలో ఎన్నికలు రావాలని ఎదురుచూస్తున్న విపక్షాలు మాత్రం ఈ విషయంలో ఏ రకంగా స్పందించాలి అనే విషయంలో తర్జనభర్జన పడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్న విపక్షాలు పీఏసీఎస్ గురించి ప్రస్తుతం పట్టించుకునే స్థితిలో లేరని తెలుస్తోంది.రుణాలు చెల్లించని కారణంగా దాదాపు 14 లక్షల మంది ఓటర్లు ఓటు వేసే, పోటీ చేసే హక్కును కోల్పోయారు. రాష్ట్రవ్యాప్తంగా 905 సొసైటీలో ఉన్న 32,99,088 మంది ఓటర్లలో, 13,98,257 మంది ఓటర్లు బకాయిలు చెల్లించని కారణంగా ఓటు వేసే లేదా పోటీ చేసే హక్కులను కోల్పోయారు. దీని ఫలితంగా ఓటర్ల సంఖ్య గణనీయంగా 43% తగ్గి 19,00,831కి చేరుకుంది. ఆర్థిక ఇబ్బందులు కాకుండా, లక్షలాది మంది రైతులు రుణ బకాయిలు తిరిగి చెల్లించకపోవడానికి రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన రుణమాఫీ కోసం ఎదురుచూడటమే కారణమని, అప్పటి అధికార పార్టీ కేవలం తమ అభ్యర్థులను నామినేట్ చేయడం ద్వారా ఎన్నికల్లో గెలవడంపై మాత్రమే దృష్టి పెట్టిందనే విమర్శలు వచ్చాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఏవిధంగా వ్యవహరిస్తుందో వేచి చూడాలి.

# క్యారెట్ జ్యూస్‌ను అసలు రోజూ ఎంత తాగాలి..?



మనకు అందుబాటులో ఉన్న అనేక రకాల కూరగాయల్లో క్యారెట్లు కూడా ఒకటి. వీటిని చాలా మంది తరచూ ఉపయోగిస్తుంటారు. క్యారెట్లను నేరుగా అలాగే తినవచ్చు. లేదా కూరల్లో వేసి వండుకుని తినవచ్చు.అయితే క్యారెట్లను రోజూతినడం కష్టంగాఉందని భావించే వారు వీటితో జ్యూస్ తయారు చేసి నిల్వ చేసుకుంటే దాన్ని రోజూ కొద్ది మొత్తంలో తాగవచ్చు. క్యారెట్ జ్యూస్‌ను రోజుకు 120 ఎంఎల్ మోతాదులో తాగితే చాలు. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. ఇక పోషకాహార నిపుణులు చెబుతున్న ప్రకారం క్యారెట్ జ్యూస్‌ను ఉదయం పరగడుపునే సేవించాలి. దీంతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు. క్యారెట్ జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల పలు వ్యాధులను సైతం నయం చేసుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ జ్యూస్ మనకు ఎంతగానో మేలు చేస్తుందని అంటున్నారు.

**కళ్ల ఆరోగ్యానికి..:** క్యారెట్లలో బీటా కెరోటిన్, లుటీన్, జియాజాంతిన్ అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి కళ్లకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. వృద్ధాప్యం కారణంగా కళ్లలో వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకుంటాయి. దీంతో కంటి ఆరోగ్యం మెరుగు పడుతుంది. క్యారెట్ లలో విటమిన్ సి, ఎ అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తాయి. తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో శరీరం ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాలను తగ్గిస్తుంది. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు.

## ఏ సమయంలో తాగితే మంచిది..?

జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు.

**చర్మ సంరక్షణకు..:** క్యారెట్ జ్యూస్‌ను తాగడం వల్ల అందులో ఉండే బీటా కెరోటిన్ చర్మాన్ని సురక్షితంగా ఉంచుతుంది. సూర్యకాంతి వల్ల చర్మానికి జరిగే నష్టాన్ని నివారిస్తుంది. దీంతో చర్మం సహజసిద్ధంగా కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. క్యారెట్లలో ఉండే విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. దీని వల్ల చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపిస్తారు. వృద్ధాప్య ఛాయలు తగ్గిపోతాయి. క్యారెట్ జ్యూస్‌లో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది బీపీని నియంత్రించడంలో సహాయం చేస్తుంది. ఈ జ్యూస్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గుతాయి. ఫలితంగా గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.


**క్యాన్సర్ రాకుండా..:** క్యారెట్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా కెరోటినాయిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయి. దీంతో పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. క్యారెట్ జ్యూస్‌ను ఉదయం సేవిస్తేనే అధిక ప్రయోజనం ఉంటుందని, ఆ సమయంలో క్యారెట్ జ్యూస్‌ను తాగితే అందులో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. క్యారెట్ జ్యూస్ ను ఉదయం తాగడం వల్ల శరీరంలో శక్తి స్థాయిలు పెరిగి రోజంతా ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. బద్దకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి. క్యారెట్ జ్యూస్ తాగితే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది.ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అందులో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఇలా క్యారెట్ జ్యూస్ ను రోజూ తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# ములుగు జిల్లాకు ఐటీ కంపెనీ..!

**వరంగల్,తెలంగాణ దిశ :** ములుగును ఐటీ హబ్‌గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది. రూ.6 కోట్లతో ఐదుఅంతస్తుల అత్యాధునిక ఐటీ భవనాన్ని నిర్మించనున్నారు.స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా టాస్క్ సెంటర్‌లో ఐటీ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటికే సిరి ఇన్ఫోటెక్ అనే కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుని కార్యకలాపాలు ప్రారంభించారు. దీని ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో ఐటీ విప్లవం సృష్టించి వేల సంఖ్యలో ఉద్యోగాలను కల్పించాలని ప్రభుత్వం కృషి చేస్తోంది.తెలంగాణ లోని వెనుకబడిన మన్యం జిల్లా ములుగును భవిష్యత్తులో ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది. స్థానిక యువతకు ఐటీ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. జిల్లాలో పెద్ద ఐటీ కంపెనీలను ఆకర్షించేలా అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ములుగు పట్టణ శివారులో సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో రూ.కోట్లతో అత్యాధునిక ఐటీ భవనం నిర్మించనున్నారు. ఈ ఐదు అంతస్తుల భవనం కోసం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖకు ప్రతిపాదనలు పంపించారు. ఒక్కో అంతస్తులో ఒక్కో ఐటీ కంపెనీని ఏర్పాటు చేసి, వేల సంఖ్యలో ఉద్యోగాలను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.నిర్మాణ బాధ్యతలను పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖకు అప్పగించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో ఉన్న తరహాలోనే ఈ భవనంలో అన్ని రకాల వసతులు కల్పించనున్నారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన నిధుల మంజూరు కోసం అధికారులు ఎదురుచూస్తున్నారు. మరోవైపు, ములుగులో ఇప్పటికే ఏర్పాటు చేసిన టాస్క్ ) సెంటర్‌లోయువతకు ఐటీ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. ఐటీ కంపెనీల ప్రాజెక్టులకు అనుగుణంగా ఉండే కోర్సులపై దృష్టి సారించి యువతను సిద్ధం చేస్తున్నారు. శిక్షణ పూర్తి అయిన వెంటనే ఇక్కడే ఉద్యోగాలు పొందేలా ఏర్పాట్లు చేస్తున్నారు.ఐటీ కంపెనీలను ఆకర్షించేదిశగా తొలి అడుగు పడింది. ములుగులోని టాస్క్ సెంటర్ ఆవరణలో సిరి ఇన్ఫోటెక్ అనే కంపెనీతో ఒప్పందం చేసుకుని నూతన భవనాన్ని నిర్మించారు. ఈ భవనంలో ఉద్యోగులు, మేనేజర్ల గదులు, వెయిటింగ్ హాల్ వంటి సౌకర్యాలు కార్పొరేట్ స్థాయిలో కల్పించారు. త్వరలోనే మంత్రి సీతక్క చేతుల మీదుగా ఈ కేంద్రాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. భవిష్యత్తులో ఈ కంపెనీ సేవలు మరింత విస్తరించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఏజెన్సీ ప్రాంతమైన ములుగులో ఐటీ విప్లవం సృష్టించి చరిత్ర సృష్టించాలని ములుగు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోంది.

# భద్రత లేని బతుకులు

## 24 క్రాఫ్ట్ కార్మికుల జీవితాలు వర్ణనాతీతం



సినిమారంగంలో ఒక సినిమా బయటకు రావాలంటే వందలాదిమంది సమిష్టి కష్టం. కొన్ని లక్షల మందికి ఉపాధిని కల్పిస్తున్న అతి పెద్ద రంగం కూడా ఇదే. ఫలితం ఎలా ఉంటుందో తెలియ కుండానే నిర్మాత వందలాది కోట్ల రూపాయలతో ఆడే ఒక రిస్కీగేమ్ ఈ సినిమా. ఒక సినిమా విడుదలవ్వాలంటే ఒక్కోసారి రెండు నుంచి మూడేళ్లపాటు రక్తాన్ని, చెమటను, అంతకుమించి హార్డ్‌వర్క్‌ని ధారపోయాల్సి వుం టుంది. ఆన్‌ది స్క్రీన్ హీరో శాసిస్తే, బిహైండ్ ది స్క్రీన్ డైరెక్టర్ శాసిస్తాడు. చలనచిత్రానికి సంబంధించి 24 శాఖలను సమన్వయ పరిచి సమర్థవంతంగా ఆయాశాఖల నుంచితనకు కావాల్సిన విధంగా వారి సామర్థ్యాన్ని ఉపయోగించుకుని తన ఆలోచనలకు ప్రాణం పోసి తెరపైకి ఒక దృశ్యంగా మలచే వ్యక్తే దర్శకుడు. ఓ సినిమా హిట్ అవ్వాలన్నా, ఫ్లాప్ అవ్వాలన్నా అంతా ఆయన చేతిలోనే ఉంటుంది. ఒక సినిమా రూపొందాలంటే 24 విభాగాలు పనిచేయాలి. స్టంట్–దర్శకులు, స్టంట్ –ఆర్టిస్టులు.. గూస్ బంప్స్ వచ్చే పోరాట సన్నివేశాలు, ఉత్కంఠభరితమైన సాహసాలు ఈ స్టంట్ మాస్టర్ల ఆధ్వర్యంలోనే జరుగుతాయి. వీరు తమ జీవితాలను సైతం ఫణంగా పెట్టి రిస్క్ సన్నివేశాలు చేస్తారు.ఈ కళకు శౌర్యం, దూకుడు తప్పనిసరి.

ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని: సినీ రంగంలో స్టంట్ మాస్టర్లు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. సినిమా చిత్రీకరణల్లో స్టంట్స్ చేస్తున్నప్పుడు నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. కథానాయకులకు డూప్‌లుగా నటించేవారు స్టంట్‌లు చేస్తున్న సమయంలో ప్రమాదాలకు గురై మృత్యువాతపడుతుంటారు. దాదాపుగా అందరి కథానాయకులకు డూప్‌లు ఉంటుంటారు. షూటింగ్‌లో స్టంట్స్ చేస్తున్నప్పుడు తగిన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. నిరంతరం తీవ్ర ఒత్తిడి, తిరిగి ఇంటికి వెళ్తామో? లేదో? తెలియని ప్రమాదకరమైన స్టంట్‌లు చేసే స్టంట్ మాస్టర్లు, ఇతర సిబ్బందికి తగిన వేతనాలు లభించకపోవడం ఒక సమస్య. ప్రతిభావంతులైన స్టంట్ మాస్టర్లకు టాలీవుడ్‌లో కొదవలేదు. కానీ తగిన అవకాశాలు చాలామందికి తక్కువగానే లభిస్తున్నాయి. పనిచేసే వారిపై అధిక పని ఒత్తిడి కూడా ఉంటోంది. ప్రమాదాల్లో చనిపోవటం, గాయపడటం, కాలో, చేయి వంటివి విరిగిపోవటం వంటివి జరిగిన సమయంలో చిత్ర పరిశ్రమ ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వాలు కూడా ఆ దిశగా రక్షణ చర్యలు చేపట్టాలి.

ఆర్ట్ డైరెక్టర్ల అవస్థలు: డైరెక్టర్ సినిమాకి సంబంధించి ప్రాపర్టీస్ చూసుకుంటారు. దర్శకుడు అభిరుచులకు తగినట్లుగా బ్యాగ్రౌండ్‌లో ఉండాల్సిన అన్ని విషయాలను ఫైనలైజ్ చేసేది ఆర్ట్ విభాగం వారే. ఈ విభాగంలో కూడా ఎంతో మంది పనిచేస్తున్నారు. దర్శకుడి ఆలోచనలకు అనుగుణంగా సెట్లు వేసే సమయంలో బడ్జెట్ ఒక్కోసారి పెరగటం, ఇంకోసారి తగ్గటం జరుగుతుంటుంది. దీనికి ఆర్ట్ విభాగం వారని కించపర్చేలా నిర్మాతలు వ్యాఖ్యానాలు చేస్తుంటారు.

డ్యాన్సర్లకు అరకొర వేతనాలే: మిగతా కార్మికులతో పోలిస్తే డ్యాన్స్ విభాగంలో డ్యాన్సర్లకు నెలలో కేవలం 10 రోజులకు మించి పని ఉండదు. ఇచ్చే వేతనాలు కూడా అరకొరే. ఆన్‌స్క్రీన్‌లో కనిస్తామనే ఊహలో కొందరు తక్కువ పేమెంట్లకు కూడా పనిచేస్తుంటారు. ఇచ్చే మొత్తమే తక్కువ కాగా, రిహార్సల్స్ పేరుతో నాలుగైదు రోజులు సెట్లలోకి వచ్చి నిపుణత సాధించాల్సివుంటుంది. అప్పటికీ కొరియోగ్రాఫర్, నిర్మాత, దర్శకులకు నచ్చిన వారినే పనుల్లో పెట్టుకుంటుంటారు. మిగతా వారికి పనీ ఉండదు. పేమెంట్లు రావు.

ఆర్టిస్టుల అవస్థలు వర్ణనాతీతం: సినిమాల్లో నటీనటుల నటనను మనం ఎంతగా ఎంజాయ్ చేస్తామో.. వాళ్ళ వాయిసెస్‌కు కూడా మనం అలాగే మెస్మరైజ్ అవుతాం. వాళ్ళ నటన మనల్ని ఎంతలా ప్రభావితం చేసి.. వాళ్ళను గుర్తుంచుకునేలా చేస్తుందో వాళ్ళ గాత్రం కూడా మనపై అలాంటి ప్రభావమే చూపిస్తాయి. తన గాత్రాన్ని అరువు ఇచ్చే డబ్బింగ్ ఆర్టిస్టలకు కూడా కనీస వేతనాలు రావటం లేదు. చాలా సినిమాలకు పనిచేస్తున్నా పేమెంట్లు పెండింగ్ ఉంటున్నాయి. సినిమా షూటింగ్ ఫైనల్ అవుట్‌పుట్ విడుదలయ్యే వరకు దర్శకుడు సహా సినిమా యూనిట్ మొత్తం అనేక ప్రాంతాలకు ప్రయాణిస్తూ ఉంటారు. వారిని గమ్యస్థానాలకు చేర్చే డ్రైవర్లకు కూడా సరైన గుర్తింపు ఉండటం లేదు. కనీస వేతనాలు అమలు కావటం లేదు. మిగతా వారి కంటే డ్రైవర్లే ముందు బయలు దేరి వెళ్లి ఒక్కొక్కరినీ వాహనాల్లో ఎక్కించుకోవాలి. ప్రొడక్షన్ ఉమెన్ విభాగంలో మొత్తం మహిళలు మాత్రమే ఉంటారు. వీరు ప్రొడక్షన్ అసిస్టెంట్ల సూచనల మేరకు సినిమా సెట్ మొత్తాన్ని శుభ్రంగా ఉంచడం సహా సినిమాకు సంబంధించి ఇతరత్రా చిన్న పనులు చేసే వారికి కూడా అంతంతమాత్రంగా వేతనాలు అందుతున్నాయి. షుటింగ్ మొదలైన నుంచి పూర్తయ్యే వరకూ అన్ని పనులు చూసుకునేది ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్‌లే. నిర్మాతల ఆదేశాల మేరకు షుటింగ్ పనులు, కార్లు పంపించడం, భోజన వసతి, షుటింగ్ పూర్తయ్యాక వారి ప్రాంతాలకు చేరవేసే వరకూ అన్ని బాధ్యతలు చూసే వీరు కూడా ఇబ్బందులనే ఎదుర్కొంటున్నారు. సమయానికి పేమెంట్లు రాకపోవటంతో తనపరిధిలో పనిచేయించటానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టెక్నికల్ స్కిల్స్ ఉన్నా సరే..!: పగలును రాత్రిగానూ, రాత్రిని పగలుగానే మార్చగలిగే లైటింగ్ కార్మికులు టెక్నిక్స్‌తో మ్యాజిక్ చేస్తూ ఉంటారు. అవసరానికి అనుగుణంగా వీరు లైటింగ్ ఫిక్స్ చేస్తూ ఉంటారు. కార్పెంటర్లు, పెయింటర్లు సెట్ తయారీదారులు స్టూడియో వర్కర్స్. వీరికి అంతంతమాత్రంగానే వేతనాలు అందుతున్నాయి. ప్రొడక్షన్ అసిస్టెంట్లుగా పనిచేసే వీరు సెట్ అసిస్టెంట్లుగా షూటింగ్ స్పాట్‌లో ఉండే అందరికీ ఆహార పదార్థాలు అందజేస్తూ ఉంటారు. కొందరు ఎగవేత పెడుతుండటంతో ఇబ్బందులు పడుతున్నారు. షూటింగ్‌లో ముఖ్యపాత్ర పోషిస్తూ నటీనటులను అందంగా తయారు చేయాలన్నా, అందంగాఉన్న వ్యక్తిని డీగ్లామర్‌గామార్చేదివీళ్లే. నటుల ను పాత్రకు తగ్గట్టుగా తీర్చిదిద్దుతున్నారు. వీరికీ అరకొర మొత్తాలే అందుతున్నాయి. దర్శకుడి అవసరానికి తగినట్లుగా నటీనటులకు దుస్తులను సిద్ధం చేసే కాస్ట్యూమ్ డిజైనర్లకు కూడా అరకొర వేతనాలు అందుతున్నాయి. ఆడియోగ్రాఫర్లు లవ్‌స్టోరీ, హారర్, థ్రిల్లర్, యాక్షన్–జోనర్ ఏదైనా సరే సన్నివేశాన్ని బట్టి సౌండ్ ఎఫెక్ట్స్‌ను సెట్ చేస్తుంటారు. ఇలా 24 క్రాఫ్ట్‌ల పరిధిలో పనిచేసే కార్మికులు గత అగ్రిమెంట్ మేరకు తమకు వేతనం 30 శాతం పెంచాలని కోరుతూ గత కొన్ని రోజులుగా పోరుబాట పట్టిన విషయం తెలిసిందే.

# గ్రామాల్లో మొదలైన స్థానిక సౌస్థల రాజకీయ అలజడి

**నర్సంపేట,తెలంగాణ దిశ :** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సౌస్థల షెడ్యూల్ వెలుపరుచునున్న నేపథ్యంలో గ్రామాల్లో రాజకీయ అలజడి మొదలైంది.పార్టీల వారీగా కార్యకర్తలను సన్నద్ధం చేస్తున్నారు. మండలాల వారీగా సమావేశాలు నిర్వహిస్తు,మెజారిటీగా స్థానాలు కైవసం చేసునుకునేందుకు కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల నాయకులు ఒకరిపై ఒక్కరు విమర్శలు చేసుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 31జెడ్ పి లు,556 జెడ్‌పిటిసి స్థానాలు, 556 ఎం పి పి స్థానాలు,5773 ఎం పి టి సి స్థానాలు,12778 గ్రామపంచా యతీలు,112694 వార్డు సభ్యుల స్థానాలు ఖరారు చేయగా అందులో వరంగల్ జిల్లాలో జిల్లా చైర్మన్ 1,జెడ్ పి టి సి లు 11,ఎం పి పి లు 11ఎం పి టి సి లు 130,జి పి లు 317,వార్డ్ లు 2754 ఉన్నాయి.జిల్లా వ్యాప్తంగా రాజకీయ సమీకరనలు ఉపందుకున్నాయి.కాంగ్రెస్,బి ఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు నూతన మండల కమిటీలను ఎన్నుకున్నారు. మండలాల వారీగా కార్యకర్తలను సమాయాత్తం చేస్తూ ఎవరికివారు పార్టీ బలోపేతం కోసం ప్రయత్నాలు చేసుకుంటున్నారు.బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు స్థానిక సౌస్థల్లో మెజారిటీ సీట్లు సాధించాలంటే 6 గ్యారంటీల మేనిఫెస్టోతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పై ఇచ్చిన హామీలు అమలు కాలేదనే ప్రచారం ముందుకు తీసుకు పోవాలనే లక్ష్యంతో కార్యకర్తలకు సూచనలు ఇస్తున్నట్లు సమాచారం.అధికార కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు సాధించు కోవాలనే లక్ష్యంగా,10 సంవత్సరాలు బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉండి నిరుపేద ప్రజలకు ఒక్క ఇళ్లు కట్టించ లేదనే ప్రచారం ప్రజల్లో కి తీసుకు వెళ్లడంతో పాటు రాష్ట్రాన్ని అప్పుల ఉభిలోకి తీసుకు వెళ్లిందనే ప్రచారం చేయాలని,మేనిపెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటిల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు,ఉచిత కరంటు,5 వందలకు గ్యాసు,రైతులకు 5 వందల బోనస్ రైతు రుణమాఫీ,మహిళలకు ఉచిత బస్సు,రాజీవ్ యువవికాసం, అమలు చేయబోయే మహాలక్ష్మి పథకాలను ప్రజల్లో కి తీసుకు పోవడంతో పాటు అర్హులైన నిరుపేదలకు ఉచిత సన్నాబియ్యం పంపిణి కార్యక్రమం

జోరుగా ప్రచారం చేసి మెజారిటీ స్థానాలు సాధించు కోవాలని చూస్తున్నట్లు సమాచారం.అదేవిదంగా బిజెపి స్థానిక సౌస్థల్లో కొంత మేరకు మెజారిటి సాధించుకోవాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలుస్తుంది. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలనే విదంగా కార్యకర్తలకు సూచనలు ఇస్తున్నట్లు సమాచారం.వామపక్షాల విషయానికి వస్తే ఎవరితోనైనా పొత్తు పెట్టుకుంటారా స్వాతంత్రంగా పోటీకి దిగుతారా అనేది వేచి చూడాల్సిందే..

## రాజీవ్ స్వగృహ టవర్లు సేల్



రాజీవ్ స్వగృహ కార్పొరేషన్‌కు చెందిన టౌన్‌షిప్‌లలో అసంపూర్తిగా ఉన్న బహుళ అంతస్తుల భవనాల (3 టవర్లు) విక్రయం ద్వారా ప్రభుత్వానికి రూ. 70.11 కోట్ల ఆదాయం వచ్చింది. నగర శివార్లలోని పోచారం టౌన్‌షిప్‌లో రెండు టవర్లను, గాజుల రామారంలో ఒక టవర్‌ను బుధవారం లాటరీ ద్వారా అమ్మేశారు. కాగా, చదరపు అడుగుకు పోచారంలో రూ. 1,650, గాజుల రామారంలో రూ. 1,995గా ధరల్ని నిర్ణయించారు. ఇందులో భాగంగా పోచారంలో 72 ఫ్లాట్లతో ఉన్న ఓ టవర్‌ను ఎన్‌టీపీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్‌కు రూ. 13.78 కోట్లకు, 122 ఫ్లాట్లున్న మరో టవర్‌ను గాయత్రీ ఎడ్యుకేషన్ అండ్ కల్చరల్ ట్రస్టుకు రూ. 30 కోట్లకు అమ్మేశారు. అలాగే గాజుల రామారంలోని 112 ఫ్లాట్లున్న టవర్‌ను ఎఫ్‌సీఐ ఎంప్లాయిస్ అసోసియేషన్‌కు రూ. 26.33 కోట్లకు విక్రయించారు.

## ఎకరా రూ.70 కోట్లు... రూ.547 కోట్లకు 7.8 ఎకరాల్ని కొన్న గోద్రెజ్

హైదరాబాద్: హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంపై గోద్రెజ్ కన్నేసింది. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు (కేపీహెచ్‌బీ)కు చెందిన 7.8 ఎకరాల భూమిని ఈ-వేలం ద్వారా విక్రయించగా, రూ. 547 కోట్లకు సదరు సంస్థ కొన్నది మరి. ఎకరం రూ. 70 కోట్లు పలకడం విశేషం. హౌజింగ్ బోర్డు బుధవారం చేపట్టిన వేలంలో గోద్రెజ్ ప్రాపర్టీస్‌తోపాటు అరబిందో రియల్టీ, ప్రెస్టీజ్ ఎస్టేట్స్, అశోక బిల్డర్ వంటి ప్రముఖ నిర్మాణ రంగ సంస్థలు పోటీపడ్డాయి. ఈ క్రమంలోనే ఒక్కో ఎకరం రూ. 70 కోట్లకు గోద్రెజ్ సంస్థ కొనుగోలు చేసింది.
హైటెక్ సిటీకి సమీపంలో ఉన్న ఈ ప్రాంతంలో ఇప్పటికే అనేక సంస్థలకు చెందిన బహుళ అంతస్థుల భవనాలున్నాయి. ఈ లావాదేవీతో త్వరలో గోద్రెజ్ ఆధ్వర్యంలోనూ మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ఇక్కడ రానున్నది. కాగా, ఈ భూముల వేలానికి హౌసింగ్ బోర్డు గత నెలలోనే నోటిఫికేషన్ ఇచ్చింది. ఎకరాకు రూ. 40 కోట్లను కనీస ధరగా నిర్ణయించింది. దీంతో గోద్రెజ్ అత్యధిక ధరతో బిడ్ దాఖలు చేసినట్టు హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ గౌతం తెలిపారు.




# బీమాకు జీఎస్టీ ఊరట..!


న్యూఢిల్లీ,: త్వరలో వ్యక్తిగత జీవిత, ఆరోగ్య బీమా పాలసీలకు వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) మినహాయింపు దక్కనున్నది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు రాష్ట్రాలు జై కొడుతున్నట్టు బీహార్ ఉప ముఖ్యమంత్రి, ఆరోగ్య, జీవిత బీమాలపై ఏర్పాటైన రాష్ట్ర మంత్రుల బృందం (జీవోఎం) కన్వీనర్ సామ్రాట్ చౌధరి తెలిపారు. తెలంగాణ, ఏపీ సహా 13 రాష్ట్రాల మంత్రులు సభ్యులుగా ఉన్న ఈ జీవోఎం బుధవారం ఇక్కడ సమావేశమైంది. ఈ సందర్భంగానే సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆయన పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. కాగా, ప్రస్తుతం ఆరోగ్య, జీవిత బీమా పాలసీల ప్రీమియంలపై 18 శాతం జీఎస్టీ పడుతున్న విషయం తెలిసిందే. అయితే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో వచ్చే నెలలో జరుగబోయే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకోవచ్చని అంటున్నారు. 'ఈ ప్రతిపాదనకు దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలు మద్దతు పలికాయి. అయితే జీఎస్టీ మినహాయింపు ప్రయోజనం.. కంపెనీలకుగాక, కస్టమర్లకే అందాలని, అందుకోసం ఓ యంత్రాంగాన్ని తేవాలని కోరాయి' అని జీవోఎంలో సభ్యత్వం ఉన్న తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. అయితే జీఎస్టీ కౌన్సిల్ ఈ అంశంపై ఓ నిర్ణయం తీసుకుంటుందని ఆయన చెప్పారు. కాగా, వ్యక్తిగత బీమా పాలసీలకు జీఎస్టీ మినహాయింపుతో ఏటా దాదాపు రూ. 9,700 కోట్ల ఆదాయాన్ని కోల్పోవాల్సి వస్తుందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆరోగ్య బీమా ప్రీమియంలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 8,262.94 కోట్ల జీఎస్టీని వసూలు చేశాయి. అలాగే హెల్త్ రీఇన్సూరెన్స్ ప్రీమియంలపై రూ. 1,484.36 కోట్లు వసూలు చేశాయి. ఇక జీఎస్టీ మండలికి జీవోఎం తమ నివేదికను ఈ ఏడాది అక్టోబర్ ఆఖరుకల్లా అందించాల్సి ఉన్నది. ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు, ఆందోళనల్నీ ఈ నివేదికలో పొందుపర్చినట్టు సామ్రాట్ చౌధరి తెలిపారు. ఇదిలావుంటే పంద్రాగస్టు రోజున కేంద్రం ప్రకటించిన తర్వాతి తరం జీఎస్టీ సంస్కరణల్లో భాగంగానే ఆరోగ్య, జీవిత బీమా పాలసీల ప్రీమియంలపై జీఎస్టీ ఎత్తివేత ప్రతిపాదన అని చెప్తున్నారు. ఇప్పటికే జీఎస్టీ స్లాబులను 4 నుంచి 2కు తగ్గించాలని కేంద్రం ప్రతిపాదించిన సంగతి విదితమే. ప్రస్తుతమున్న 5, 12, 18, 28 శాతం స్లాబుల్లో 12 శాతం స్లాబులోని 99 శాతం వస్తూత్పత్తులను 5 శాతం స్లాబులోకి, 28 శాతం స్లాబులోని 90 శాతం వస్తూత్పత్తులను 18 శాతం స్లాబులోకి మార్చి ఆయా (12, 28) స్లాబులను తొలగించాలని చూస్తున్నారు. మిగిలేవి 5 శాతం, 18 శాతం స్లాబులే. మెరిట్, స్టాండర్డ్ ఆధారంగా వస్తూత్పత్తులను వర్గీకరించబోతున్నారు. పొగాకు ఉత్పత్తులు, లగ్జరీ కార్లు, బైకులు తదితరాలపై 40 శాతం జీఎస్టీ ఉంటుంది. వీటన్నిటిపై చర్చించేందుకే తాజా జీవోఎం భేటీ జరిగింది. జీఎస్టీ విధానంలో తమ ప్రభుత్వం తీసుకురావాలనుకుంటున్న సంస్కరణల్ని జీవోఎంకు ఆర్థిక మంత్రి నిర్మల తాజా సమావేశంలో వివరించారు. ఈ అంశంపై రాష్ట్రాలను ఒక్క తాటిపైకి తెచ్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నది. ఇదిలావుంటే నష్టపరిహార సెస్సుపైనా జీవోఎం ప్రధానంగా దృష్టి పెట్టింది. కేంద్ర, రాష్ట్రాల పన్నులను కలిపి 2017 జూలై 1న దేశవ్యాప్తంగా జీఎస్టీని అమల్లోకి తెచ్చినది తెలిసిందే. అయితే జీఎస్టీతో రాష్ట్రాలకు వాటిల్లుతున్న రెవిన్యూ నష్టాల భర్తీకి నష్టపరిహార సెస్సును విధించారు. తొలుత ఐదేండ్లనుకున్నా కరోనాతో మారిన పరిస్థితుల దృష్ట్యా వచ్చే మార్చి 31దాకా




పొడిగించారు. కరోనాతో జీఎస్టీ ఆదాయం పడిపోయిందని, అయినప్పటికీ రాష్ట్రాలకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉన్నందున.. అప్పులు చేసి కడుతున్నామని, వాటిని తీర్చేందుకే నష్టపరిహార సెస్సు అమలును పెంచామని మోదీ సర్కారు చెప్తున్నది. ఈ నేపథ్యంలో గడువు దాటిన తర్వాత సెస్సు సంగతి ఏంటన్నదానిపై ఈ మేరకు ఏర్పాటైన జీవోఎం చర్చిస్తున్నట్టు సమాచారం. అయితే మరో రెండేండ్లు పొడిగించవచ్చన్న అంచనాలున్నాయి. కానీ రికార్డు స్థాయిలో నెలవారీ జీఎస్టీ వసూళ్లు నమోదవుతున్న దృష్ట్యా ఈ ఊహాగానాలకు ప్రాధాన్యత ఏర్పడుతున్నదిప్పుడు.

## ఆన్‌లైన్ గేమింగ్‌తో భారీ నష్టం..

న్యూఢిల్లీ,: ఆన్‌లైన్ రియల్ మనీ గేమింగ్‌తో ప్రజలు భారీగా నష్టపోతున్నారు. ప్రతీయేటా 45 కోట్ల మంది భారతీయులు సుమారు రూ. 20 వేల కోట్ల మేర నష్టపోవచ్చునని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆన్‌లైన్‌రియల్ మనీ గేమింగ్ సమాజానికి ఒక పెద్ద సమస్యగా తయారైందని ప్రభుత్వం గుర్తించిందని, ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్టు ఆ వర్గాలు తెలిపాయి. ఆన్‌లైన్ గేమింగ్‌పై నిషేధం విధించాలనే ఉద్దేశంతో రూపొందించిన ప్రత్యేక బిల్లును లోక్‌సభలో నరేంద్ర మోదీ సర్కార్ ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుత సమాజంలో ఆన్‌లైన్ గేమింగ్ మనీ ఒక పెద్ద సమస్యగా తయారైందని, ప్రతీ పార్లమెంట్ సభ్యుడు దీనిపైఆందోళన వ్యక్తం చేస్తున్నారని,పరిశ్రమ విభాగం నుంచి వచ్చే ఆదాయంలో మూడింట ఒకవంతు సంక్షేమానికి కేటాయిస్తున్నదన్నారు. నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘించి ఆన్‌లైన్ మనీ గేమింగ్ సేవలు ఎవరైనా అందిస్తే వారికి మూడేండ్ల వరకు జైలు శిక్ష లేదా కోటి రూపాయల వరకు జరిమానా, లేదా రెండూ విధించవచ్చునని బిల్లు ప్రతిపాదించింది.



## 3 సంవత్సరాల ఎఫ్డీ పై అత్యధిక రాబడిని ఇస్తున్న పెద్ద బ్యాంకులు




ప్రస్తుత రోజుల్లో ఆర్థిక క్రమశిక్షణ పెరుగుతోంది. ఆచితూచి ఖర్చు చేస్తూ పొదుపుకు ఇంపార్టెన్స్ ఇస్తున్నారు. సేవ్ చేసిన డబ్బును పెట్టుబడి పెట్టేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. అయితే ఇన్వెస్ట్ చేసేందుకు అనేక మార్గాలున్నాయి. స్టాక్ మార్కెట్స్, ఈటీఎఫ్, మ్యూచువల్ ఫండ్స్ చాలా ఆప్షన్స్ ఉన్నాయి. కానీ ప్రజలు ఇప్పటికీ బ్యాంక్ ఎఫ్డీని ఎక్కువగా విశ్వసిస్తారు. బ్యాంక్ ఎఫ్డీలో గ్యారంటీ రాబడి లభిస్తుంది. 3సంవత్సరాల ఎఫ్డీ పై అత్యధిక రాబడిని ఇస్తున్న పెద్ద బ్యాంకులు ఏవో ఇప్పుడు చూద్దాం. పైసా బజార్ వెబ్‌సైట్ ఆధారంగా ఈ జాబితాలో ప్రైవేట్, ప్రభుత్వ బ్యాంకులు ఉన్నాయి. ఈ జాబితా ప్రకారం, పెద్ద ప్రభుత్వ బ్యాంకులలో, యాక్సిస్ బ్యాంక్ 3 సంవత్సరాల FDపై అత్యధిక రాబడిని ఇస్తోంది. యాక్సిస్ బ్యాంక్ 3 సంవత్సరాలపై 6.50 శాతం రాబడిని అందిస్తోంది. ప్రైవేట్ బ్యాంకులలో, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అత్యధిక రాబడిని ఇస్తోంది. ఇది 3 సంవత్సరాల FDపె6.50% రాబడిని అందిస్తోంది. దీనితో పాటు, వం టి ప్రముఖ బ్యాంకులు 3 సంవత్సరాల FD పై 6.60%, HDFC 6.45% అందిస్తున్నాయి. అదేవిధంగా,పెద్ద ప్రభుత్వ బ్యాంకులు 6.30%, పంజాబ్ నేషనల్ బ్యాంక్ 6.40% అందిస్తున్నాయి.


# రోగ నిరోధకతను పెంచే ఆహారమే మేలు



వేసవిలో ఎండ వేడి తగలకుండా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నామో.. వర్షాకాలంలోనూ కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. వర్షాకాలంలో చిటపట చినుకుల మధ్య వేడివేడిగా ఏమైనా చిరుతిళ్లు తినాలనిపిస్తుంది. కానీ.. శరీరానికి పోషకాలు అందించే, రోగనిరోధక శక్తిని పెంచే ఆహారం, పండ్లు తినడం ఉత్తమం. పైగా ఇది సీజన్ మారటంతో జ్వరం, జలుబు, అలర్జీ, ఇన్‌ఫెక్షన్, అజీర్ణ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. వీటినుంచి మనల్ని మనం కాపాడుకోవాలంటే శరీరానికి శక్తి అవసరం. వ్యాధినిరోధక శక్తి అవసరం. ప్రస్తుత పరిస్థితుల్లో మన ఆరోగ్యానికి ఎంతో అవసరం కూడా. అందుకు తినాల్సిన పండ్ల గురించి తెలుసుకుందాం. నేరేడు: సీజనల్‌గా వర్షాకాలంలో నేరేడు పండ్లు విరివిగా లభిస్తున్నాయి. వీటిలో కేలరీలు తక్కువ. ఇనుము, ఫోలేట్, పొటాషి యం, విటమిన్లు ఎక్కువగా ఉండటంతో బరువు తగ్గాలనుకునే వారికి ఇవి మంచి చాయిస్. అజీర్తిని తగ్గిస్తాయి కూడా. చెర్రీస్ : వర్షాకాలంలో ఎక్కువగా వచ్చే పండ్లలో చెర్రీస్ ఒకటి. యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగాఉండే పండ్లు ఇవి. మెదడుపై ఒత్తిడి తగ్గించి ప్రశాంతతకలిగేలా చేస్తాయి. ఇన్‌ఫెక్షన్లనుంచి కాపాడుతుంది. అరటిపండ్లు : విటమిన్స్ ఎక్కువగా ఉండే అరటిపండు ఎంతో ఆరోగ్యం. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అజీర్తి సమస్యలను పోగొడుతుంది. పిల్లలకు అరటిపండ్లు చాలా మంచివి. రోజుకో పండైనా తినిపించాలి. దీంతో శరీరానికి శక్తి లభిస్తుంది.
యాపిల్ :వర్షాకాలానికి తగ్గట్టు శరీరంలోయాక్టివ్ నెస్ కాస్త నెమ్మదిస్తుంది. దీంతో శరీరంలో జరిగే జీవక్రియ వేగం కూడా తక్కువగా ఉంటుంది. వీటిని అధిగమించేందుకు యాపిల్ పండు ఉత్తమం.
రేగు : వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి. ఫ్లూ, జలుబు వంటి ఇన్ ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది.
దానిమ్మ: ఇవి ఆరోగ్యానికి చాలా మంచివి. రక్తం పడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పిల్లల నుంచి పెద్దల వరకూ రోజకొక పండైనా తింటే ఆరోగ్యంగా ఉంటారు.
బొప్పాయి : విటమిన్ 'సి' అధికంగా లబించే పండు బొప్పాయి. ఆరోగ్యానికి ఎంతో మంచిది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. వర్షాకాలంలో వచ్చే అనారోగ్య సమస్యలను దూరం చేస్తుంది. ఇందులో పీచు పదార్థం ఎక్కువ. కాస్త మితంగా తీసుకోవడం ఉత్తమం. పాటించాల్సిన జాగ్రత్తలు ఇవే..: తగినంతగా నీరు (హైడ్రేషన్) : వర్షాకాలంలో తగినంత నీరు త్రాగాలి. తక్కువ ఉష్ణోగ్రతలు ఉన్నప్పటికీ శరీరానికి నీరు అవసరం. వర్షం వల్ల వచ్చే అధిక తేమ కారణంగా డీహైడ్రేట్‌కు కారణం అవుతుంది. రోజూ కనీసం ఎనిమిది గ్లాసుల నీళ్లు తాగడం ద్వారా హైడ్రేట్‌గా ఉండొచ్చని నిపుణులు చెబుతున్నారు.
కషాయాలు, డ్రింక్స్: వర్షాకాలంలో అల్లం, హెర్బల్ టీలు, సూప్‌లు తాగాలి. ఇవి శరీరాన్ని వెచ్చగా ఉంచుతాయి. అంతేకాకుండా శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. గ్రీన్ టీ, చమోమిలే హెర్బల్ టీలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ రోగనిరోధక శక్తిని పెంచుతాయి.
సీజనల్ ఫ్రూట్స్: సీజన్‌లో లభించే పండ్లను తినాలి. యాపిల్స్, బేరి, దానిమ్మ, నారింజ పళ్లలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ పండ్లు ఆరోగ్యకరమైన రోగ నిరోధక వ్యవస్థను పెంచుతాయి. ఇన్‌ఫెక్షన్లను నిరోధిస్తాయి.
విటమిన్ సి: రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆహారంలో విటమిన్ సి ఉండే ఆహారాన్ని తినాలి. నిమ్మకాయలు, నారింజ పండ్లు, ద్రాక్ష పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. బ్రకోలీ, బెల్ పెప్పర్స్, కివీస్‌లో కూడా విటమిన్ సి సమద్ధిగా ఉంటుంది. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వ్యాధుల నుంచి కాపాడుతాయి.
సమతుల భోజనం : వర్షాకాలంలో తేలికపాటి, సమతుల ఆహారం తీసుకోవాలి. లీన్ ప్రోటీన్స్, తణధాన్యాలు కలిసి ఉండే భోజనాన్ని తినాలి. వోట్స్, క్వినోవా, బ్రౌన్ రైస్ వంటివి తినాలి. చికెన్, చేపలు, టోఫు వంటి లీన్ ప్రోటీన్స్ ద్వారా కండరాలు పెరుగుతాయి. కూరగాయలలో ఉండే ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.
ఉల్లిపాయలు, వెల్లుల్లి : వెల్లుల్లి, ఉల్లిపాయలు సహజంగా యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటాయి. ముఖ్యంగా, వర్షాకాలంలో ఎక్కువగా వచ్చే శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల నుంచి ఇవి రక్షిస్తాయి.
స్ట్రీట్‌ఫుడ్స్ వద్దు : వర్షాకాలంలో బయటి ఫుడ్స్ తినకుండా ఉండటం మేలు చేస్తుంది. వాతావరణ మార్పుల కారణంగా బయటి ఫుడ్స్ ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతాయి.
కలుషిత ఆహారాన్ని తినొద్దు: మనం తీసుకునే ఆహారంపైనే ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. శరీరానికి సరైన పోషకాలు అందించకపోతే చాలా రకాల ఇబ్బందులు తలెత్తుతాయి. ఏటేటా ప్రపంచ వ్యాప్తంగా కలుషిత ఆహారం సమస్య తీవ్రమవుతోంది. ప్రపంచ జనాభాను కలుషిత ఆహారం తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. మన దేశంలో 527 రకాల ఆహారాలు కలుషితం అవుతున్నాయని వివిధ నివేదికలు పేర్కొంటున్నాయి. అసలు ఆహారం కలుషితం అంటే ఏమిటి? ఎన్ని రకాలు? తీసుకోవాల్సిన నివారణ చర్యలేమిలో తెలుసుకుందాం..
ఆహారం ఎలా కలుషితం అవుతుందంటే...: ఆహార ఉత్పత్తుల్లోకి బ్యాక్టీరియా, వైరస్‌లు, పరాన్నజీవులు, రసాయనాలు లేదా టాక్సిన్లు వంటి హానికరమైన పదార్థాలు,జీవులు ప్రవేశిస్తే అవి కలుషితమవుతాయి. ప్రాసెసింగ్, రవాణా, స్టోరేజ్ వంటి ఏదో ఒక దశలో ఆహార ఉత్పత్తులు కలుషితం అవుతున్నాయి. మనదేశంలో కలుషితమవుతున్న ఆహారాల జాబితాలో ధాన్యాలు, కూరగాయలు, పండ్లు, పాల ఉత్పత్తులు, మాంసం, సుగంధ ద్రవ్యాలు, ప్యాక్డ్ స్నాక్స్ వంటివి ఉన్నాయి. ఈ ఆహారాలు వివిధ రోగ కారకాలు లేదా రసాయనాలతో కలుషితం కావొచ్చు. వీటిని ఆహారంగా తీసుకుంటే రోగాల తీవ్రత పెరుగుతుంది.
పరిశుభ్రత పాటించకపోవటమే కారణం: ఆహారం కలుషితం కావటానికి అనేక కారణాలున్నాయి. పారిశుధ్యం లేకపోవటం, సరైన పరిశుభ్రత పద్ధతులు పాటించకపోవటం, ఫుడ్ ప్రాసెసింగ్ సరిగ్గా చేయకపోవటం, నిల్వ, రవాణా సమయంలో జాగ్రత్తలు తీసుకోకపో వటం కూడా ప్రధాన కారణాలే. అలాగే పురుగు మందుల అధిక వినియోగం వల్ల కూడా ఆహార పదార్థాలు కలుషితమవుతున్నాయి.

# సినిమా..

## మెమోరబుల్‌గా రాంచరణ్, జాన్వీకపూర్ సాంగ్..





తెలుగు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి పెద్ది. రాంచరణ్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. యాక్షన్ డ్రామా నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రానికి ఉప్పెన ఫేం బుచ్చి బాబు సాన దర్శకత్వం వహిస్తున్నాడు. బుచ్చిబాబు సినిమా అంటే హీరోయిన్ పాత్రలు బలమైన భావోద్వేగాలు, ఎఫెక్టివ్‌గా ఉంటాయని తెలిసిందే. ఈ చిత్రంలో జాన్వీకపూర్ రాంచరణ్ ప్రియురాలిగా కనిపించనుంది. ఇప్పటివరకు ఒకే ఒక పాట షూట్ చేయగా.. త్వరలోనే రాంచరణ్, జాన్వీకపూర్‌పై వచ్చే మాంటేజ్ సాంగ్‌ను చిత్రీకరించనున్నారట మేకర్స్. ఈ పాట సినిమా కథను ముందుకు తీసుకెళ్లేలా సాగుతూ సరికొత్తగా ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్. మొత్తానికి రాంచరణ్, జాన్వీకపూర్ అంద మైన రిలేషన్‌షిప్‌ను బుచ్చిబాబు సిల్వర్ స్క్రీన్‌పై ఎలా చూపిస్తాడన్నది ఆసక్తికరంగా మారింది. పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. పెద్ది మార్చి 27న 2026న థియేట ర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రంలో జగపతిబాబు, దివ్యేందు శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి.

## నాకు మందు తాగే అలవాటు ఉంది



తెలుగులో వరుస విజయాలతో 'గోల్డెన్ బ్యూటీ'గా పేరు తెచ్చుకున్న నటి సంయుక్త మీనన్, ఇటీవల తాను చేసిన కొన్ని వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. తనకు మద్యం సేవించే అలవాటు ఉందని ఆమె బహిరంగంగా చెప్పడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అయితే, తాను రోజూ మద్యం తీసుకోనని, కేవలం తీవ్రమైన ఒత్తిడి లేదా ఆందోళనగా అనిపించిన సందర్భాల్లో మాత్రమే కొద్దిగా తీసుకుంటానని ఆమె స్పష్టం చేశారు. మానసిక ప్రశాంతత కోసం అప్పుడప్పుడు ఇలా చేస్తానని సంయుక్త వివరించారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. పవన్ కల్యాణ్ 'భీమ్లా నాయక్' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన సంయుక్త, ఆ తర్వాత 'సార్', 'విరూపాక్ష'తో పాటు పలు చిత్రాలతో విజయాలు అందుకున్నారు. బాలకృష్ణతో కలిసి నటించిన 'అఖండ 2' సినిమా ప్రీప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. 'స్వయంభు', 'నారి నారి నడుమ మురారి', పూరి జగన్నాథ్, విజయ్ సేతుపతి చిత్రాల్లో ఆమె నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమాలు షూటింగ్ జరుపుకుంటున్నాయి.

## కన్నడ భామ ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్టు



బీర్బల్ మూవీతో కెరీర్ ను స్టార్ట్ చేసిన రుక్మిణి వసంత్, సప్త సాగరాలు దాటి సైడ్ ఎ, సైడ్ బి సినిమాలతో విపరీతమైన క్రేజ్ ను సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం కన్నడ, తమిళ, తెలుగు భాషల్లో నటిస్తూ భారీ డిమాండ్ ఉన్న టాలెంటెడ్ హీరోయిన్లలో ఒకరిగా రుక్మిణి ఎదిగారు. విజయ్ సేతుపతి సరసన ఏస్ సినిమాలో నటించి కోలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన రుక్మిణి రీసెంట్ గానే కాంతార చాప్టర్1 షూటింగ్ లో జాయిన్ అయ్యారు. కాంతార1 తో పాటూ శివ కార్తికేయన్ తో కలిసి రుక్మిణి ఓ సినిమా చేస్తున్నారు. అది కాకుండా మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో కూడా రుక్మిణి హీరోయిన్ గా నటించనున్నారు. అయితే ఇప్పుడు మరో భారీ ప్రాజెక్టులో రుక్మిణి చోటు దక్కించుకుందనే విషయం ఆమెను మరోసారి వార్తల్లో నిలిపింది. పలు భాషలకు చెందిన స్టార్లు అదే యష్ హీరోగా వస్తోన్న టాక్సిక్. కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాల తర్వాత యష్ చేస్తున్న సినిమానే టాక్సిక్. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలున్నాయి. టాక్సిక్ కోసం ఇప్పటికే పలు భాషల నుంచి స్టార్లను తీసుకోగా ఇప్పుడు కన్నడ ఇండస్ట్రీ నుంచి రుక్మిణి కూడా తోడైనట్టు తెలుస్తోంది. కియారా అద్వానీ, నయనతార, హుమా ఖురేషి, తారా సుతారియా లాంటి భారీ తారాగణంతో పాటూ రుక్మిణి స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు. టాక్సిక్ లో రుక్మిణి నటిస్తుందనే విషయాన్ని మేకర్స్ ఇంకా అధికారికంగా అనౌన్స్ చేయకపోయినప్పటికీ ఇప్పటికే ఈసినిమా కోసం రుక్మిణి పలు షెడ్యూళ్ల షూటింగ్ ను కూడా పూర్తి చేశారని శాండిల్‌వుడ్ వర్గాల నుంచి లీకులందుతున్నాయి.

## పరేడ్‌లో జంటగా కనిపించిన విజయ్ దేవరకొండ- రష్మిక..





అమెరికాలోని న్యూయార్క్‌లో నిర్వహించిన 43వ వార్షిక ఇండియా డే పరేడ్ గ్రాండ్‌గా జరిగింది. భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జాతీయ ఉత్సవాలుగా జరుపుకునే క్రమంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ ప్రతి సంవత్సరం ఈ పరేడ్‌ను నిర్వహిస్తూ వస్తుంది. భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత కాన్సులేట్ ఆధ్వర్యంలో అమెరికాలో అతిపెద్ద భారతీయ పరేడ్ అయిన "ఇండియా డే పరేడ్" అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు వేలాదిమంది భారతీయ అమెరికన్లు, విదేశీ స్నేహితులు హాజరయ్యారు. ప్రముఖ సినీతారలు రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ ఈ కార్యక్రమానికి 2025 సంవత్సరానికి గాను "గ్రాండ్ మార్షల్స్"గా హాజరై పరేడ్‌కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరిద్దరూ భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని ప్రతినిధిగా చాటి చెప్పారు. వేదికపై కాంగ్రెస్ సభ్యుడు శ్రీ థానేదార్, న్యూయార్క్ మేయర్ ఎరిక్ ఆడమ్స్, పార్లమెంటు సభ్యుడు సత్నామ్ సింగ్ సంధు తదితర ప్రముఖులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయుల ఐక్యత, శ్రమ, సంస్కృతి విశిష్టతను వారు కొనియాడారు. "భారత్ వెలుపల అతిపెద్ద పరేడ్ వేడుకను న్యూయార్క్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవం రూపంలో జరుపుకున్నాం. వేడుకల్లో పాల్గొన్న అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ పరేడ్‌ను ఇంత గొప్పగా నిర్వహించినందుకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ కి ప్రత్యేక ధన్యవాదాలు అని కాన్సులేట్ పేర్కొంది. దేశం దాటి ప్రపంచానికి భారత్ గొప్పతనాన్ని చాటి చెప్పే ఈ వేడుక, భారతీయు లు గర్వపడేలా చేసింది. ఇక ఈసారి న్యూయార్క్ లో జరిగిన ఇండియన్ పరేడ్ లో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న గెస్టులుగా హాజరు కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఇద్దరూ కలిసి పరేడ్ లో పాల్గొనడంతో వారి ఇద్దరి ఫోటోలు, వీడియోలు వైరల్ గా మారాయి. ఇక ఇప్పుడు సమ్మె కారణంగా షూటింగ్స్ ఆగడంతో పరేడ్ తర్వాత రష్మిక- విజయ్ వెకేషన్ వెళతారనే చర్చ నడుస్తుంది.

## డబ్బింగ్ స్టేజీలో ఓజీ




మెగాస్టార్ చిరంజీవి తమ్ముడిగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన నటుడు పవన్ కళ్యాణ్? కెరియర్ స్టార్టింగ్ లో ఆయన మంచి సినిమాలను చేసి చాలా తక్కువ సమయంలోనే పవర్ స్టార్ గా చాలా గొప్ప ఇమేజ్ ని సంపాదించుకున్నాడు. చిరంజీవి తమ్ముడి గా వచ్చినప్పటికి తనకంటూ ఒక ఓన్ స్టైల్ ను ఏర్పాటు చేసుకొని తనకంటు ఒక సెపరేట్ ఫ్యాన్ బేస్ ను నిర్మించున్నాడు. ప్రస్తుతం చిరంజీవిని మించిన అభిమానులను సంపాదించుకోవడమే కాకుండా పాలిటిక్స్ లో కూడా తన సత్తా చాటుతున్నాడు. ఏపీ డిప్యూటీ సీఎం గా తన పదవి బాధ్యతలను కొనసాగిస్తున్న పవన్ కళ్యాణ్ సమయం దొరికిన ప్రతిసారి తన ప్రేక్షకులను అలరించడానికి కొన్ని సినిమాలైతే చేస్తున్నాడు. ఇక ఇప్పటికే ఈ సంవత్సరం హరిహర వీరమల్లు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆయన ఆ సినిమాతో ఏ మాత్రం తన సత్తాను చాటుకోలేకపోయాడు. ఇక మరోసారి సెప్టెంబర్ 25వ తేదీన ఓజి సినిమాతో యావత్ సినిమా ప్రేక్షకులందరిని అలరించడమే లక్ష్యంగా పెట్టుకొని బరిలోకి దిగుతున్నాడు?ఇక ప్రస్తుతం ఈ సినిమాకి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా నడుస్తున్నాయి. ఇక ఇలాంటి సందర్భంలోనే పవన్ కళ్యాణ్ సైతం తన పాత్రకి డబ్బింగ్ చెబుతున్నట్టుగా తెలుస్తోంది. తన డబ్బింగ్ మొత్తాన్ని పూర్తిచేసి హరీష్ శంకర్ డైరెక్షన్ లో చేస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా షూటింగ్ ను కూడా కంప్లీట్ చేయాలని చూస్తున్నాడు. ఇక ప్రస్తుతం సినీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె తాత్కాలికంగా కొనసాగుతున్నప్పటికి ఆ సమ్మె విరమించిన తర్వాత ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా షూటింగ్ లో పాల్గొనడానికి సన్నాహాలు చేసుకుంటున్నాడు. ఇక ఆలోపు ఓజీ సినిమా డబ్బింగ్ పనులను పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నాడు?ఇక ఇప్పటివరకు పవన్ కళ్యాణ్ ఎలాంటి సినిమాలు చేసిన కూడా ఓజీ సినిమాతో తన అభిమానులు తన నుంచి ఎలాంటి సినిమానైతే ఎక్స్ పెక్ట్ స్తున్నారో అలాంటి ఒక అద్భుతమైన సినిమాని ప్రేక్షకులకు అందించడానికి ఆయన సిద్ధమయ్యారట. మరి ఈ సినిమాతో పాన్ ఇండియాలో భారీ గుర్తింపును సంపాదించుకోవడమే కాకుండా ఆయనకంటూ ఒక సపరేట్ క్రేజ్ ను కూడా తెచ్చుకుంటాడు అంటూ అతని అభిమానులు అలాగే ఓజీ సినిమా మేకర్స్ కూడా అదే అభిప్రా యాన్ని వ్యక్తం చేస్తున్నారు? చూడాలి మరి పవన్ కళ్యాణ్ కెరియర్ లోనే ది బెస్ట్ సినిమాగా ఈ మూవీ నిలుస్తుందా లేదా అనేది?




Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215